WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం 4 ఆగస్టు 2024

సంపుటి: 14, సంచిక: 121, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ప్రముఖ నృత్యకారిణి యామిని కృష్ణమూర్తి కన్నుమూత



న్యూఢిల్లీ, ఆగస్ట్ 3(నిఘా న్యూస్) ప్రముఖ నృత్యకారిణి యామిని కృష్ణమూర్తి(84) శనివారం కన్నుమూశారు. ఆమె గత కొంత కాలంగా వయోభార సమస్యలతో బాధపడుతున్నారు. దిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె స్వస్థలం ఆంధ్ర ప్రదేశ్‌లోని -వివరాలు2లో

## 317 జీవోపై... కేబినెట్ సబ్ కమిటీ భేటీ

2



## అసెంబ్లీ సాక్షిగా...



ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదన్న అక్బరుద్దీన్

# ముఖ్యమంత్రి అబద్ధాలు

### గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే కాలం గడిపిన కాంగ్రెస్

- అసెంబ్లీలో బిఆర్ఎస్ గొంతు నొక్కారు
- ఏడు నెలల్లోనే రేవంత్ వికృతి రూపం బయట పడింది
- సమస్యలపై మాట్లాడుదాం అనుకుంటే మైకులు కట్టేశారు
- జీరో అవర్ ఎత్తివేశారు, క్వశ్చన్ హావర్ లేకుండా చేశారు
- కెసిఆర్‌ను తిట్టేందుకే సభను నడిపారు
- కళ్ళున్న కభోది రేవంత్ అన్న మాజీ మంత్రిమాజీ మంత్రి వేముల



హైదరాబాద్ ఆగస్ట్ 3(నిఘా న్యూస్) అసెంబ్లీలో బీర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడిచిందని అన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.జీరో అవర్ మొత్తం ఎత్తివేశారని, ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు. అసెంబ్లీ విరీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన విరీడియాతో మాట్లాడారు. సభలో చర్చలకు అవకాశం ఇవ్వలేదని ప్రజా సమస్యలపై మాట్లాడదామంటే మైకులు కట్టేశారని ఇదేంటని అడిగితే మార్షల్స్‌తో బయటకు తరలించారని మండిపడ్డారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడానికే అసెంబ్లీని వినియోగించు కున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిరదని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు నియంతృత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదని అక్బరుద్దీన్ కూడా అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న ఎంఐఎం కూడా కాంగ్రెస్ తీరును తప్పుబట్టిందని తెలిపారు. రేవంత్ సభా నాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని అన్నారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుడు దోవ పట్టించారని విమర్శించారు. ఏ చర్చపై కూడా పూర్తిగా మాట్లాడనివ్వలేదని అన్నారు. హావిరీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హావిరీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలల్కెనా వంద రోజుల్లో అమలుచేస్తామన్న హావిరీలు నెరవేర్చలేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పారని అన్నారు.తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎక్కడ్కెనా ఉద్యోగాలు భర్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను ఎంపిక చేస్తే, ఈ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఒప్పందంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు ఉందని అన్నారు. ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తొక్కిపెట్టి తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అబద్దాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ

### గత నాలుగేళ్లేగా దరఖాస్తుదారుల ఎదురుచూపులు

### కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

జయశంకర్ భూపాలపల్లి ఆగస్ట్3 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండిరగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ప‌క్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ -వివరాలు2లో

## ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి



న్యూఢిల్లీ, ఆగస్ట్ 3(నిఘా న్యూస్) భారత్‌లో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహార, పోష్టికార భద్రతకు పరిష్కారాలు చూపేందుకు భారత్ పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 65 ఏళ్ల తర్వాత ఇండియాలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎకానమిస్ట్స్ సదస్సులో ఆయన మాట్లాడారు. సమగ్ర వ్యవసాయ విధానంపై 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ఫోకస్ పెట్టినట్లు ప్రధాని మోదీ తెలిపారు. గతంలో -వివరాలు2లో

## పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు



### ఇజ్రాయెల్‌కు భద్రత కల్పిస్తాం: జో బైడెన్

### ఆగస్టు 8 వరకూ ఎయిర్ ఇండియా విమానాల రద్దు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 3(నిఘా న్యూస్) హమాస్‌కు చెందిన ఇద్దరు అగ్రనేతలు, హెజ్‌బొల్లాకు చెందిన సీనియర్ మిలిటరీ కమాండర్ హత్యలతో పశ్చిమాసియా నివురు గప్పిన నిప్పులా ఉంది. ఈ మూడు హత్యలలో రెండింటిలో ఇజ్రాయెల్ హస్తం ఉందని ఇరాన్, హమాస్, హెజ్‌బొల్లా ఆరోపిస్తున్నాయి. ఈ మూడు ఇజ్రాయెల్‌పైకి దండెత్తే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి ఇరాన్ సుప్రీం నేత -వివరాలు2లో



## దారి మళ్ళిన దళితబంధు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం ఆగస్ట్ 3 (నిఘా న్యూస్): దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సవిరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్దిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్దిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్దిదారుల వద్ద ఉన్నాయా లేదా అవి దారి మళ్లాయా, అనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇతరులకు -వివరాలు2లో

## నెలాఖరులోగా ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు

### ఇండస్ట్రియల్ పార్క్‌లకు మంత్రుల శంకుస్థాపన




భూపాలపల్లి ఆగస్ట్ 3(నిఘా న్యూస్): పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెద్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడిరచారు. శనివారం భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి విరీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.5 లక్షల ఇందిరమ్మ -వివరాలు2లో

## త్వరలో 2019 కౌలు రైతు చట్టం రద్దు

### వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

2





## భూ కబ్జాదారులపై కఠిన చర్యలు

### వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, ఆగస్ట్ 3(నిఘా న్యూస్): అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదు. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం. రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. మంగళగిరి లోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... వినతులు అన్నింటిని పరిష్కరించడమే లక్ష్యం. ప్రతీ ఒక్కరి సమస్యా సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం. వచ్చిన వినతులన్నీ శాఖల -వివరాలు2లో

# నెలాఖరులోగా ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి

ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్‌ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్‌ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్థించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడిరచారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్‌ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్‌ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు.



రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్‌ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు..త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు.అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందిం చామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్టమొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ఈ జిల్లాలో ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నారు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.



## 317 జీవోపై... కేబినెట్ సబ్ కమిటీ భేటీ

హైదరాబాద్ ఆగస్ట్ 3(నిఘా న్యూస్) 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సమావేశమైంది. కమిటీ సభ్యుడు, మంత్రి శ్రీధర్‌బాబు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో 317 జీవోపై స్థానికతకు సంబంధించి రెండు రకాల ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖ కేబినెట్ సబ్ కమిటీ ముందు ప్రతిపాదించింది. ఈ అంశాలను సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి తుది నివేదికను సబ్ కమిటీకి సమర్పించాలని ఆదేశించింది. అలాగే, జీవో46కు సంబంధించిన అంశాలపై న్యాయ నిపుణులతో చర్చించింది. సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి మహేశ్ దత్ ఎక్కా, రిటైర్డ్ ఐఏఎస్‌లు శివశంకర్, బుసాని వెంకటేశ్వరరావు, సబ్ కమిటీ కన్సల్టెంట్, జాయింట్ సెక్రెటరీ సర్వీసెస్ జి సునీత దేవి, సహాయ కార్యదర్శి మల్లికార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధరణి తప్పులను గుర్తించని బీఆర్‌ఎస్

### మంత్రి పొంగులేటి విమర్శలు

ఖమ్మం,ఆగస్ట్ 3 (నిఘా న్యూస్) ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. సొంత నియోజకవర్గమైన పాలేరు పాత కాలువకి నీటిని విడుదల చేయడం జరిగిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఓడిపోవ డానికి కారణం ధరణి అన్న సంగతి ఈరోజుకి కూడా వాళ్ళు తెలుసు కోకపోవడం దురదృష్టకరం అన్నారు. అప్పటి పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మా ప్రభుత్వం రాగానే ధరణిని తీసుకెళ్లి బంగాళాఖాతంలో కలుపుతూమని ఆనాడే చెప్పామన్నారు. నిన్న అసెంబ్లీలో ఈనాటి ప్రతి పక్షమైన బీఆర్‌ఎస్ నాయకులు మా ధరణి వల్ల కోటి మంది ఆనందంగా ఉన్నారని వారి సొంత డబ్బా కొట్టుకున్నారు అంటూ మండిపడ్డారు. దేశంలో ఉన్న 18 రాష్ట్రాల్లో రెవెన్యూ చట్టాలని క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో ఉన్న మంచిని తీసుకొని ఒక కొత్త చట్టాన్ని తీసుకు రాబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడిరచారు. ఆనాటి ప్రభుత్వం లాగా కాకుండా ప్రజా అభిప్రాయాలతో మంచి చట్టాన్ని తీసుకు రాబోతున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఆ చట్టం యొక్క వివరాలు పబ్లిక్ డోమెన్ లో పొందుపరచడం జరుగుతుంది.. కవులు, కళాకారులు గ్రామాల్లో ఉన్న రైతులు ప్రతి ఒక్కరి సూచనల మేరకు మంచిని తీసుకొని మంచి రెవెన్యూ చట్టాన్ని తయారు చేయబోతున్నామన్నారు. రైతాంగం ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలాగా తిరగకుండా ఈ పేదోడి ప్రభుత్వం రైతన్నలకి మంచి చట్టాన్ని ప్రవేశ పెడుతుందని అన్నారు.

## దారి మళ్ళిన దళితబంధు

మొదటి పేజీ తరువాయి

అమ్మారా, బదిలీ చేశారా అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్దిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్దిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి. వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.

## పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు

మొదటి పేజీ తరువాయి

అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశించినట్లు అంతర్జాతీయ మీడియా లో వార్తలు వెలువడుతున్నాయి. అటు ఇరాన్ ముప్పు నుంచి ఇజ్రాయెల్‌కు భద్రత కల్పిస్తామని జో బైడెన్, నెతన్యాహుకు హామీ ఇచ్చినట్లు శ్వేతసౌధం వెల్లడించింది. పశ్చిమాసియాకు యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లను పంపిస్తోంది. ఈ నేపథ్యంలో ఎయిర్‌ఇండియా ఇజ్రాయెల్ రాజధాని టెల్ ఆవీవ్‌కు విమాన సర్వీసులను నిలిపివేసింది. ఆగస్టు 8వ తేదీ వరకూ టెల్‌అవీవ్ నుంచి వచ్చే అక్కడకు వెళ్లే విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఎయిర్‌ఇండియా ప్రకటించింది. టికెట్ల రద్దు, రీ షెడ్యూలింగ్‌పై ఒకసారి ఛార్జీల మినహాయింపు ఇస్తామంటూ తెలిపింది. దిల్లీ–టెల్ అవీవ్ మధ్య ఎయిర్ ఇండియా వారానికి నాలుగు సర్వీసులను నడుపుతోంది. హెజ్‌బొల్లా సీనియర్ మిలటరీ కమాండర్ ఫాధ్ షుక్ర్ మృతిచెందిన 48 గంటల్లోనే, ఇజ్రాయెల్ భూభాగంపైకి రాకెట్ల దాడి జరిగింది. ఈ దాడి స్వయంగా తామే చేశామని హెజ్‌బొల్లా ప్రకటించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) కూడా ధ్రువీకరించింది. అయితే వీటివల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపింది. అలాగే ఇజ్రాయెల్ లోపల హెజ్‌బొల్లా దాడులకు పాల్పడొచ్చని ఇరాన్ అంచనా వేస్తోంది. ఈ సమాచారం పశ్చిమాసియా ఉద్రిక్తతలను మరింత తీవ్రం చేస్తోంది. సైనిక స్థావరాలే కాకుండా సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ అంచనా వేసింది."హెజ్‌బొల్లా మరిన్ని లక్ష్యాలపై గురిపెట్టొచ్చు. ఇజ్రాయెల్ లోపల దాడులు జరగొచ్చని మేం అంచనా వేస్తున్నాం. తన ప్రతిస్పందనను మిలిటరీ లక్ష్యాలకే పరిమితం చేయదు" అని ఇరాన్ హెచ్చరించింది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇజ్రాయల్, ఇరాన్ దేశాలకు వెళ్లవద్దని దేశ ప్రజలను కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఆ దేశాలకు వెళ్లే వారు ఉంటే తమ ప్రయాణాన్ని రద్దు చేసుకోవాలని కోరింది. అక్కడ జరిగే దాడి వల్ల ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని చెప్పింది. అలాగే ఇజ్రాయిల్‌లో ఉంటున్న భారతీయ పౌరులకు భారతీయ రాయబార కార్యాలయం కీలక ఆదేశాలు జారీ చేసింది. జాగ్రత్తగా ఉండాలని, అనవసర ప్రయాణాలను నివారించాలని చెప్పింది. స్థానిక అధికారులు సూచించిన భద్రతా ప్రోటోకాల్‌కి కట్టుబడాలని తన ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేసింది.

## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ

మొదటి పేజీ తరువాయి

అథారిటి పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్‌ఆర్‌ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూర్చే ఎల్‌ఆర్‌ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం వీరీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కార పక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ పక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రావిరీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయ పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## త్వరలో 2019 కౌలు రైతు చట్టం రద్దు

అమరావతి, ఆగస్ట్ 3(నిఘా న్యూస్): సహకార వ్యవస్థను గాడిలో పెట్టి సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాలా సేవలందిస్తామని, అందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తాం. భూ యజమాని అంగీకారం ఉంటేనే కార్డు ఇవ్వాలని మెలిక పెట్టడంతో, గతంలో వచ్చిన ప్రయోజనాలు కూడా అందక రైతులకు అన్యాయం జరుగుతోంది. ప్రతి కౌలు రైతుకు బ్యాంకురుణాలు, ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం. సహకార వ్యవస్థలో ఈ–కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలి. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించాలి, చిట్టచివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం. ... అని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో 90 శాతానికిపైగా కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారు. సీసీఆర్‌సీ పేరిట అనాలోచిత చట్టాన్ని తెచ్చి అన్నదాతలను గత ప్రభుత్వం నట్టేట ముంచింది. పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న నిజమైన రైతులకు రుణాలు ఇవ్వాలి. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపాలి... అని ఉన్నతాధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. అన్ని జిల్లాల్లో ఆప్కాబ్ మరియు డీసీసీబీ శాఖలను విస్తరించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలన్నారు. స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ.. సహకార వ్యవస్థలో కేంద్రం ఇటీవల చేపట్టిన సమీక్షలో ఏపీ మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం సహకార వ్యవస్థలో ఉన్న ఇబ్బందులను తొలగించడానికి డిజిటైజేషన్ చాలా అవసరమని, అధికారులంతా ఇందుకు తగినవిధంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆప్కాబ్ ఆధ్వర్యంలో రూపొందించిన వాట్సప్ బ్యాంకింగ్ సేవలను మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. దరఖాస్తు మీద సంతకం చేసి ఇందులో మొట్టమొదటి సభ్యుడిగా చేరారు. అనంతరం 26 జిల్లాల అధికారుల నుంచి వాస్తవ పరిస్థితులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.ఎస్.రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మన్ ఎ.బాబు, డీసీవోస్, 26 జిల్లాల డీసీసీబీ, డీసీఎంఎస్, పీఏసీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులపై కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

వారీగా విభజించి నిర్ధిష్ట కాలపరిమితి లోగా వాటి పరిష్కారమయ్యేలా కార్యాచరణ రూపొందించుకున్నాం. ఉద్యోగులు కూడా పెద్ద ఎత్తున సమస్యలతో వస్తున్నారు. కార్యకర్తలు, ప్రజలు, ఉద్యోగ సమస్యలు ఇలా ... వాటన్నింటిని విభజించి పరిష్కరిస్తాం. ... అని చెప్పారు. గత అయిదేళ్లకు సంబంధించిన రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. వీటికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటాం. ప్రతి మండలంలోనూ ఓ భూకుంభకోణం వెలుగు చూస్తోంది. రికార్డులను కూడా తారుమారు చేశారు. రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. నియోజకవర్గాల్లో, జిల్లా స్థాయిల్లో ఫిర్యాదులు తీసుకునేలా చర్యలు చేపడతాం. ... అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జిల్లాల్లో నా పర్యటనల సందర్భంగా ఎవ్వరూ ఇబ్బంది పడకుండా పోలీసు వ్యవస్థలోనూ మార్పులు తెస్తామన్నారు. పోలీసు వ్యవస్థ సంయమనం పాటిస్తూ ప్రజా పోలీసింగ్ చేసే వ్యవస్థగా మారుస్తామని చెప్పారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చంద్రబాబును కలిసి వినతులు ఇచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన బాధితులతో ఎన్టీఆర్ భవన్ కిటకిటలాడింది. సీఎం ప్రతి ఒక్కరి వద్దకెళ్లి వినతులు, పార్టీ శ్రేణుల నుంచి అర్జీలను స్వీకరించారు. గడిచిన 50 రోజులుగా 10 వేలకుపైగా అర్జీలు వచ్చినట్లు అంచనా. సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజల కోసం కేంద్ర కార్యాలయంలో మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. 10 రోజులు పాటు రోజుకో మంత్రి , ఒక సీనియర్ టీడీపీ నేత అందుబాటులో ఉండే విధంగా అధిష్ఠానం కార్యాచరణ రూపొందించింది.

నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఈ ఘటనలో తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు చనిపోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రొద్దుటూరులో 10వ తరగతి చదువుకుంటోంది. రాత్రికి రాత్రి కుటుంబంలో తల్లిదండ్రులతో సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథ అయ్యింది. ఆమెకు అండగా ఉంటామని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు.



ప్రస్తుతం ప్రసన్న తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ(70) సంరక్షణలో ఉందని అధికారులు వివరించారు. ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు....వృద్ధురాలైన నాగమ్మకు కూడా రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను అదేశించారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామన్నారు.




## ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి

మొదటి పేజీ తరువాయి

ఇండియాలో ఈ సమావేశాన్ని నిర్వహించినప్పుడు, అప్పుడే భారత్ స్వతంత్ర్యాన్ని సాధించిందని, ఆ సమయంలో దేశం వ్యవసాయ, ఆహార భద్రత సవాళ్లను ఎదుర్కొన్నదన్నారు. ఇప్పుడు భారత్ ఆహార మిగులు దేశంగా మారిందన్నారు. పాలు, పప్పు దినుసులు, మసాలాలు ఉత్పత్తి చేయడంలో భారత్ నెంబర్‌వన్‌గా ఉందన్నారు. ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయలు, దూది, చక్కెర, టీ పొడి ఉత్పత్తిలో ఇండియా రెండవ స్థానంలో ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఓ దశలో భారత ఆహార భద్రత విషయంలో ప్రపంచం ఆందోళన చెందినదని, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహారభద్రత, పౌష్టికార భద్రతకు సంబంధించిన సమస్యలకు పరిష్కారాలు ఇస్తోందని మోదీ చెప్పారు. రైతు ఆర్థికవేత్తలకు సదస్సుకు 70 దేశాలకు చెందిన వెయ్యి మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆగస్టు రెండ నుంచి ఏడవ తేదీ వరకు ఈ సదస్సు జరగనున్నది. గడిచిన పదేళ్లలో విభిన్న వాతావరణాన్ని తట్టుకునే 1900 రకాల పంట వెరైటీలను భారత్ అభివృద్ధి చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. కెమికల్ ఫ్రీ నేచురల్ ఫార్మింగ్‌ను ఇండియా ప్రమోట్ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రముఖ నృత్యకారిణి యామిని కృష్ణమూర్తి కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా మదనపల్లె. 1940లో జన్మించిన ఆమె.. వేల సంఖ్యలో భరతనాట్య ప్రదర్శనలిచ్చారు. భరతనాట్యం, కూచిపూడిలో విశేష ప్రతిభ కనబరిచారు. ఆమె ప్రతిభకు పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్, సంగీత నాటక అకాడమీ అవార్డులను అందుకున్నారు. అయిదేళ్ల వయసులోనే చెన్నైలోని కళాక్షేత్ర స్కూల్ ఆఫ్ డ్యాన్స్‌లో భరతనాట్యం శిక్షణ తీసుకున్నారు. అప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదిగారు. 1957లో మద్రాస్‌లో తొలి ప్రదర్శన ఇచ్చిన ఆమె తర్వాత వెనుదిరిగి చూసుకోలేదు. తన ప్రతిభతో టీటీడీ ఆస్థాన నర్తకిగా ఎదిగారు. భరతనాట్యంలో విశేష ప్రావీణ్యం సంపాదించిన తర్వాత కూచిపూడిలోనూ రాణించారు. యామినీ కృష్ణమూర్తిని 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. 1977లో సంగీత నాటక అకాడమీ అవార్డు ఆమెను వరించింది. దిల్లీలో నృత్య కేంద్రం స్థాపించి ఎంతోమంది ఔత్సాహిక యువతులకు ఆమె నాట్యంలో శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దారు.



ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా మలక్ పేట్ లో ఎమ్మార్పీఎస్ నేతలు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నేతలు అందరూ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ సుదీర్ఘమైన, శాంతియుత పోరాటానికి భారత అత్యున్నత న్యాయస్థానం న్యాయం చేసిందన్నారు.

*-మలక్ పేట్, ఆగస్ట్ 3 (నిఘా న్యూస్):*

## గోల్డ్ తండాలో తల్లిపాల వారోత్సవం

### అనంతగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ మంగ



**సూర్యాపేట, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని గోల్డ్ తండ గ్రామంలో తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని,పుట్టిన గంగంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని ఐసీడీఎస్ అనంతగిరి ప్రాజెక్టు సూపర్వైజర్ మంగా అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామం అంగన్వాడి ఒకటవ,రెండు,మూడు కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి.ఈ సందర్భంగా సూపర్వైజర్ మంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లల బరువు ఎత్తును కొలతలు వేశారు.అనంతరం మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే ముర్రపాలు పట్టించాలని, తద్వార శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై వారు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు గంగా, కమల, సుశీల, పాఠశాల ఉపాధ్యాయులు మోతి లాల్,శ్రీదేవి,ఆశాలు బుజ్జి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యాగశాల పనులను పరిశీలించిన చేతన



**హబ్సిగూడ, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ లోని స్ట్రీట్ నెంబర్ – 8 వెలుగుగుట్టలోని మల్లికార్జునస్వామి, అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న యాగశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు విద్యుత్ స్తంభాలు యాగశాలకు అడ్డుగా ఉన్నాయని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులకు పిలిపించి విద్యుత్ స్తంభాలు పక్కకు జరపాలిసిందిగా కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎఈ. రాంరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఎంపీడీవోగా సుష్మ



**సూర్యాపేట, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** అనంతగిరి ఎంపీడిఓ గా భాధ్యతలు చేపట్టిన సుష్మను పలువురు నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరావు. బుర్ర పుల్లారెడ్డి ఈధుల కృష్ణయ్య. బుర్ర నర్సిరెడ్డి మట్టపల్లి రామకోటయ్య గుండ్లపల్లి వెంకన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబునాయక్. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు. తదితురులు పాల్కొన్నారు.

## వాడేకర్ లక్ష్మణ్ కు ఇంపాక్ట్ అవార్డు




**భైంసా, ఆగష్టు 3 (నిఘా న్యూస్):** ఆనందీత ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ మోటివేషన్ ట్రైనర్ వాడేకర్ లక్ష్మణ్ కి ఇటీవల ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో హరిహర కళ భావన్, సికింద్రాబాద్లో నిర్వహించిన మూడు రోజుల మెగా ఇంపాక్ట్ వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల్లో భాగస్వామ్యమై, తన అద్భుతమైన ప్రేరణాత్మక శిక్షణతో యువతను, విద్యార్థులను ప్రభావితం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రాముఖ్యతను సంతరించుకున్న లక్ష్మణ్, ఆయన చేసిన విశేష సేవలకు గాను ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అవార్డు తో సత్కరించడం జరిగింది. ఈ అవార్డును ఎంవియన్ కశ్యప్ ఇంటర్నేషనల్ లైఫ్ కోచ్ చేతుల మీదుగా వాడేకర్ లక్ష్మణ్ స్వీకరించారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### ఎమ్మెల్యే బలరామకృష్ణ



**కోరుకొండ, ఆగస్టు 3 (నిఘ న్యూస్):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, వినూత్నంగా ఆలోచన చేసి జనవాణి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని రూపొందించారు. సీతానగరం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సీతానగరం మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను అత్యంత సావధానంగా సహనంతో విని వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడారు. ముఖ్యంగా ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, వీధి లైట్లు వంటి సమస్యలతో ప్రజలు వినతి పత్రాలు అందించారు. వీటితో పాటు పంటలు దెబ్బతిన్న రైతులు, రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే బలరామకృష్ణకు అందించారు. ప్రతి సమస్యను ఎంతో శ్రద్ధతో పరిశీలించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ, ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను అప్పటికప్పుడే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరిస్తున్న సమస్యలను సకాలంలో పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ప్రజా దర్బార్ కు వచ్చే అర్జీలలో ధర్మబద్ధంగా ఉన్న ప్రతి అర్జీని తమ బృందం పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టం చేశారు. రాజానగరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన కర్తవ్యంగా పేర్కొన్నారు. ఈ మహా యజ్ఞానికి అధికారులు ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజానగరం నియోజకవర్గాన్ని ప్రశాంతమైన అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దు తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# విజయవంతంగా ఆపరేషన్ ముస్కాన్

### కమీషనరేట్ పరిధిలో 70 మంది బాల కార్మికులకు విముక్తి



**రామగుండం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుంది. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా ముగిసిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ,నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్–10 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో 70 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో 40, మంచిర్యాల జిల్లా పరిదిలో 30మంది బాల కార్మికులను గుర్తించి తల్లితండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

# స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు

### కలెక్టరు కార్యాలయం ముందు రేపు నిరసన



**శ్రీకాకుళం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ఆగష్టు 5న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసనను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి. హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలో జిల్లా సిఐటియు కార్యాలయంలో జరిగిన సిఐటియు జిల్లా సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ, వివోఎలు (వెలుగు), ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు, స్కూల్ స్వీపర్లు తదితర కార్మికులను పాలకపార్టీ నేతలు రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని, కక్షలతో అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు. కొత్తవారిని నియమించి డబ్బులు దండుకోవాలన్నది కొందరు నాయకుల ప్రయత్నమని విమర్శించారు. మా పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పటిదాక మీరు ఉద్యోగాలు చేశారు. ఇప్పుడు మా వాళ్ళు ఉద్యోగాలు చేస్తారు వంటి వాదనలు చేస్తున్న కొందరు నాయకులకు ఇవి నామినేటెడ్ చేసే రాజకీయ పదవులు కాదని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.ఆదినారాయణమూర్తి, కె.సూరయ్య, నగర్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్





**మేడ్చల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గల 14వ వార్డులో రూపాయలు 3.5 లక్షలతో నూతన సి సి రోడ్డు నిర్మాణాన్ని చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈసంధర్భంగాచైర్పర్సన్మాట్లాడుతూ మౌలిక సధుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ పట్టణంలో ప్రతి వార్డును అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. నూతన సి సి రోడ్లు, బి టి రోడ్ల నిర్మాణాలతో ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగు పరచామని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. మేడ్చల్ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు సుదీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ మేడ్చల్ శాసన సభ నియోజక వర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మేడ్చల్ పట్టణ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం చైర్ పర్సన్, స్థానిక కౌన్సిలర్ తో కలిసి 14 వ వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ప్రజలు తీసుకున్న మొక్కల సంరక్షణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నరసింహ రెడ్డి ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి

### ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి




**హబ్సిగూడ, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన ఏర్పరుచుకోవాలని ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెకర్ లక్ష్మి మాధవి సూచించారు. శనివారం హబ్సిగూడలోని శ్రీ చైతన్య కాలేజీలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను పరుపవద్దని తెలిపారు. వారి తల్లితండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడపవద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందర పాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు సరవడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఆధునికతతోపాటు సైబర్ క్రైంలు, మోసాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కాలేజీ ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



రాజానగరం నియోజకవర్గంలోని మూడు మండల హెడ్ క్వార్టర్స్ లో అన్నా క్యాంటీన్లు, డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే ఇటీవల అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్నికలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు.

*-రాజానగరం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):*

## కారేపల్లిలో తల్లిపాల వారోత్సవం



**కారేపల్లి, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలో కారేపల్లి సెక్టర్ సూపర్వైజర్ రాధ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తల్లిపాల వల్ల బిడ్డలకు చేకూరే లాభాలను వివరించారు. ఆరు నెలల పాటు బిడ్డలకు తల్లిపాలే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఒడిదుడుకులను.. ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి

### పల్లవి పాఠశాలలో విద్యార్థి నాయకుల పదవీ స్వీకరణ




**బోడుప్పల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** బోడుప్పల్ లోని పల్లవి మోడల్ స్కూల్ లో పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ తనూజ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థి నాయకుల పదవీ స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమాండింగ్ ఆఫీసర్ తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి యూనిట్ కల్నల్ ప్రసూనాథ్ పాల్గొన్నారు. తదనంతరం ముఖ్య అతిథులు విద్యార్థి నాయకులకు నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తూ వారికి బ్యాడ్జీలను బహుకరించారు. ఈ సందర్భంగా కల్నల్ ప్రసూనాథ్ మాట్లాడుతూ సమాజంలోని పరిస్థితులను బట్టి విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. విద్యార్థులందరూ లక్ష్య సాధనతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి నాయకులను అభినందించారు.

## జనసేన దృష్టికి సంఘమిత్రల సమస్యలు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలంలోని 13 గ్రామాలకు చెందిన సంఘమిత్రలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటను కలిసి వినతి పత్రం అందించారు. తాము సంఘమిత్ర ఉద్యోగంలో కొనసాగుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ప్రభుత్వం మారిన తరువాత స్థానిక నాయకుల నుండి రాజీనామా చేయాలంటూ ఒత్తిళ్లు ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. ఉద్యోగం కోల్పోతే కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపు, ప్రతీకార చర్యలకు తావు లేదని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఇలాంటివి పరిస్థుతులు పునరావృతం కాకుండా వారి సమస్యను స్థానిక ఎమ్మెల్యే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి జనసేన తరఫున అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## డిప్యూటీ మేయర్ ను కలిసిన శ్రీ హెూమ్స్ కాలనీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 3 (నిఘా న్యూస్) :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ కార్యాలయం వద్ద బాచుపల్లి శ్రీ హెూమ్స్ కాలనీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ నూతన కమిటీ సభ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హెూమ్స్ కాలనీ నూతన యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రామోజీ రావు, హెూనొరరి ప్రెసిడెంట్ తాళ్లూరి ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్ రాజేష్ చౌదరి, జనరల్ సెక్రటరీ విజయ్ కుమార్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ రాఘవేందర్ రెడ్డి, ట్రెజరర్ కిరణ్, జాయిన్ ట్రెజర్ శశి భూషణ్ కల్చర్ ఆండ్ స్పోర్ట్స్ రజినీకాంత్ అనిల్ కుమార్ హర్ష శ్రీకాంత్ రెడ్డి మాధవ్ సీనియర్ అడ్వైజర్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న.. ఆదివాసీల పోరాట దినం జరపాలి

### ఏఐకెఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు



**శ్రీకాకుళం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** ఆదివాసి హక్కుల రక్షణ కోసం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9న జరపాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు,జిల్లా ఉపాధ్యక్షులు సవర బంగ్లా కుమార్ తెలిపారు. పలాస మండలం లొత్తూరు పంచాయతీ హల్దుగాంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఆదివాసి దినోత్సవం పేరుతో ఉత్సవాలు జరపడం వల్ల ఆదివాసీలకు ఒరిగేది ఏమీ లేదు ఆదివాసీల పోరాట దినంగా ఆగస్టు 9న జరపాలని ఆదివాసి హక్కుల అమల కోసం పోరాడాలని వారి పిలుపునిచ్చారు. ఆదివాసీల ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ కోల్పోయారు. కనుక ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 సందర్భంగా గ్రామ గ్రామాల్లో ఆదివాసి హక్కుల కోసం నీ, ర్యాలీలు, సభలు సమావేశాల ద్వారా ఆదివాసి ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఆయనతో పాటుగా సవర బంగ్లా కుమార్ రంగ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**పహాడీషరీఫ్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** వచ్చే స్థానిక ఎన్నికలలో అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు గెలిచేటట్లు చూడాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ ఎఫ్. ఎఫ్. గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కేఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అవగాహన కల్పించాలని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు గెలిచేటట్లు చూడాలి అన్నారు. వార్డు వార్డున సమావేశాలు ఏర్పాటు చేసి, వార్డు సమస్యలు తెలుసుకొని అవి పరిష్కారం అయ్యేందుకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వ అధికారులతో అయ్యే సమస్యలను పరిష్కరించాలని, లేదా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడమాల యాదగిరి, ఇక్బాల్ బిన్ ఖలీఫా, యూసుఫ్ పటేల్, శంషోద్దీన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఐడియల్ స్కూల్ విద్యార్థుల వనమహోత్సవం




**తూప్రాన్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఐడియల్ స్కూల్లో కరస్పాండెంట్ బృందం విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించడం జరిగింది. జాతీయ రహదారిపై ర్యాలీగా వెళ్లి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రంగకృష్ణ మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణ పరిరక్షణ సురక్షితంగా ఉంటుందని స్వచ్ఛమైన గాలి లభిస్తుందని మొక్కల ద్వారా ప్రాణదాత అయిన ఆక్సిజన్ నిండుగా లభిస్తుందని పచ్చదనంతో ప్రాంతాలన్నీ పచ్చులహారంతో ఆహ్లాదాన్ని కనబరుస్తాయని, అనేక లాభాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని వదిలి పెట్టకుండా పెంచి పెంపొందించాలని ఈ సందర్భంగా రంగకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పొండెంట్ స్వరూప రెడ్డి, ప్రిన్సిపల్ రజిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## నేడు ఉప్పల్ కు మంత్రి కోమటిరెడ్డి రాక



**ఉప్పల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొదటి సారిగా ఆదివారం సాయంత్రం ఉప్పల్ కు రానున్నట్లు ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్-నారపల్లి మార్గంలో నిర్మాణం అవుతున్న ఎలివేటెడ్ కారిడార్ పనులతో పాటు జాతీయ రహదారులను పరిశీలించనున్నారని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన తాను స్వయంగా కలిసి ఎలివేటెడ్ కారిడార్ పనులను పరిశీలించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని ఆదిత్య హాస్పిటల్ దగ్గర కు వస్తారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, అత్యదిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

# ఆగస్టు 9న ఆదివాసి హక్కుల సదస్సు

### ఆదివాసి హక్కుల పోరాట సంఘీబావ వేదిక



**జవహర్ నగర్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** ఆదివాసి హక్కులు-కార్పొరేటీకరణ సంఘీభావ ఉద్యమాలు అనే అంశాలపై జరిగే అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల బాలాజీనగర్ ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు, ఆదివాసి హక్కుల సంఘీబావ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ల బాగస్వామ్య సభ్యులు రషీద్ ద్రావిడ అధ్యక్షతన పై కార్యక్రమం జరిగింది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని, భారత ప్రజలు తమ కోసం తాము రాసుకొని ప్రకటించుకున్న రాజ్యాంగమే ప్రాతినిధ్య ప్రభుత్వాలకు మార్గ దర్శకం కావాలని వెల్లడించారు. చట్టబద్ధ పాలన లేకుండా అసమానతలకు, వివక్షలకు గురవుతున్న ప్రజలకు రక్షణ ఉండదని, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగబద్ధ పాలన దిశగా మన సమాజం చాలా సుదీర్ఘ ప్రయాణం చేసినా, ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదని అన్నారు. ముఖ్యంగా పెట్టుబడి ప్రపంచీకరణకు అనుగుణంగా ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను తీసుకొచ్చిన పిమ్మట, అప్పటి నుంచి ప్రజల జీవనోపాదుల విధ్వంసం నిరుద్యోగం అధిక ధరల వంటి సమస్యలు తీవ్ర మయ్యాయని, ప్రభుత్వం ప్రజలు వదిలేసి మార్కెట్ కోసం పని చేయడం మొదలు పెట్టిందని అన్నారు. అడవుల్ని కాపాడి, పర్యావరణాన్ని పరిరక్షించుకొని, కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలు రాజ్యాంగ విలువలకు వ్యతిరేకం అని, ప్రజల సంక్షేమాన్ని వదిలేసి కార్పొరేట్ల కోసం ఆదివాసులను చంపేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఈ మాట దేశమంతా వినిపించేలా ఎలుగెత్తి చాటవలసి ఉన్నదని అన్నారు. ఇందులో భాగంగా ఏర్పడ్డ 'ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక' అఖిల భారత సదస్సు తలపెట్టిందని, దీన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ ఉద్యమకారులను, పర్యావరణ ప్రేమికులను, ప్రజాస్వామిక వాదులను, పీడిత ఆదివాసీలను కోరారు. ఈపై కార్యక్రమంలో పిడిఎం చంద్రమౌళి, ఇఫ్టూ షేక్ షావలి, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, మల్లేష్, సావిత్రిబాయ్ పూలే మహిళా సంఘం వ్యయవస్థాపకులు అల్లూరి సావిత్రి, ఐపిఓడబ్ల్యూ పి.సునిత, ఎం.పుణ్యవతి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ టి.కాలేషా, సైయద్, టివిఐవి మబ్బుబాలు, భారత్ బచావో సోమయ్య తధితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ కోసం ఈటల హామీ

### మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు



**నాచారం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మల్లాపూర్ మాజీ కౌన్సిలర్, చర్లపల్లి డివిజన్ బిజెపి ఇన్ చార్జ్ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మల్లాపూర్, హెచ్బి కాలనీలో సంతకాల సేకరణ చేపట్టారు. సంతకాల సేకరణ పత్రాలను ఎంపీకి అందజేసినట్లు తెలిపారు. చర్లపల్లి జంక్షన్ ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో మల్లాపూర్ హెచ్.బి.కాలనీ వాసులకు మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే అనువుగా ఉంటుందని ఎంపీకి వివరించినట్లు తెలిపారు. అలాగే రెండో విడతగా ఎంఎంటీఎస్-2 మంజూరైన నేపథ్యంలో మల్లాపూర్, హెచ్బి వాసులకి ఉపయోగ కరంగా ఉంటుందని ఈసీఐఎల్, ఎన్ ఎఫ్ సి 60 సంవత్సరాల క్రితమే ఏర్పాటయ్యాయని, మల్లాపూర్ ప్రాంతంలో నివసించే వివిధ పనులపై అనునిత్యం ప్రయాణం కొనసాగిస్తారని 70 సంవత్సరాల క్రితమే మల్లాపూర్ మీదుగా రైల్వే లైన్ వెళ్లినప్పటికిని రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల మల్లాపూర్ హెచ్ బి కాలనీ వాసులు రైల్వే ప్రయాణానికి దూర మవుతున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ కు తెలిపారు. మల్లాపూర్, హెచ్ బి కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 120 కాలనీలు వెలిసి ఉన్నాయని వివరించారు. గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయకు మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చినట్టు ఆంజనేయులు గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన మల్కాజిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు మల్లాపూర్ రైల్వే స్టేషన్ ఏర్పాటుకు పార్లమెంటులో ప్రస్తావని చేస్తానని హామీ ఇచ్చారు. 100 శాతం మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ కాలనీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటార్ల శేఖర్ బాబు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పచ్చిమట్ల నర్సింగ్ గౌడ్, జిహెచ్ఎంసి మాజీ వార్డు సభ్యులు కేశవరం యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళలకు ఎమ్మెల్యే వీల్ చైర్ అందచేత




**గోకవరం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన దివ్యాంగులు ఉపకరణముల గుర్తింపు శిబిరంలో గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన కొమల్లపల్లి నాగవల్లి ప్రమాదానికి గురై మంచానికే పరిమిత మైందని ఆమెకు వీల్ చైర్ అవసరమని అత్యవసరంగా ఆమెకు వీల్ చైర్ అవసరమని ఎమ్మెల్యే కు విన్నవించగా శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అందజేశారు. దివ్యాంగుల ఉపకరణాల శిబిరంలో బ్యాటరీ చార్జింగ్ సైకిల్ 87, మూడు చక్రంల సైకిల్ లు 36, వీల్ చైర్స్ 67, చంక కర్రలు66, శ్రవణ యంత్రములు 50, కృత్రిమ అవయవాలు 22 కాలిపర్స్01, బ్లైండ్ స్టిక్స్ 21, వాకింగ్ స్టిక్స్02 మొత్తం 352 ఉపకర్ణములకు రిజిస్ట్రేషన్లు నిర్వహించడం జరిగింది.

# పీవీ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**మేడ్చల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నరసింహారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో కంటి సంబంధిత, డెంటల్, జనరల్ సర్జన్ కు సంబంధించిన వాటికి విద్యార్థులకు, విద్యార్థి తల్లిదండ్రులకు ఉచితంగా వైద్యం చేసి అవసరమైన వాళ్లకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మర్రి దీపికా నరసింహారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల దృష్ట్యా విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని రోగాలను దరిచేరనీయకుండా కాపాడుకోవాలని అన్నారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ,శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, మేడ్చల్ మండలం ప్రైవేట్ పాఠశాలల ప్రెసిడెంట్ గిరిబాబు, అడ్వైజర్ పాండు, పాఠశాల యాజమాన్యం రామేశ్వర్ రెడ్డి, నరసింహ గౌడ్, ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ హెడ్ సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో వైద్య శిబిరం



**హైదరాబాద్, ఆగస్ట్ 3 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు ఆదేశాలతో డిసిపి అడ్మిన్ ఇందిర పర్యవేక్షణలో అంబర్ పేటలోని ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్ లో రాచకొండ రిజర్వు పోలీసు సిబ్బందికి శనివారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ క్యాంపులో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత రక్త పరీక్షలు, సౌజన్య డెంటల్ హాస్పిటల్ వారిచే డెంటల్ పరీక్షలు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో 320 మంది వివిధ విభాగాలకు చెందిన సీఏఆర్ సిబ్బంది వివిధ రకాల టెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్, అడిషనల్ డిసిపి అడ్మిన్, ఇమ్మన్యుయేల్, ఎసిపి అడ్మిన్, సురేష్, ఎసిపి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, యూనిట్ డాక్టర్ అచ్యుతరావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ భద్రారెడ్డి, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ సురేందర్ (కార్డియో), డాక్టర్ నిహారిక (గైనకాల్జీ), డాక్టర్ రాధిక (జనరల్ ఫిజియన్), డాక్టర్ ప్రసాద్, జనరల్ ఫిజియన్, జనరల్ మేనేజర్ రవి కుమార్, భద్రత పిఆర్వో శివ, సౌజన్య డెంటల్ హాస్పిటల్ డాక్టర్ అమిత్, డాక్టర్ వైష్ణవి, మార్కెటింగ్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వైకల్ క్యాన్సర్ తో మహిళలు అప్రమత్తం

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.పావని



**వికారాబాద్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** మహిళలు (సర్వైకల్ క్యాన్సర్) గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ తో అప్రమత్తంగా ఉండాలని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ పావని వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, మహిళలకు, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ రావడానికి కారణాలు తెలిపారు. అధిక ప్రసవాలు చేయించుకోవడం, కుటుంబ నియంత్రణ పాటించక పోవడం, ప్రధానంగా హెచ్ పి. వి. 16, హెచ్. పి.వి.18, అనే వైరస్ వలన ఈ వ్యాధి సంక్రమిస్తుందని వివరించారు. సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలను తెలిపారు. అధిక రక్తస్రావం కావడం, ఆకలి లేకపోవడం, కారణం లేకుండానే బరువు తగ్గడం, నెలసరి జరిగే ప్రక్రియ మధ్యలో రక్తస్రావం కావడం, తదితర లక్షణాలు తెలిపారు. వ్యాధి నివారణ 11 సంవత్సరాల బాలికల వయసు నుండి హెచ్ పివి. వైరస్ నివారణ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి ప్యాప్ స్మియర్ పరీక్షలు చేయించుకోవడం విస్మరించకూడదని పునరుద్ఘాటించారు. ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు సర్వ సాధారణమైనదని, అందరికీ అందుబాటులో ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వ్యాధి ప్రారంభ దశలో ఉన్నప్పుడే ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదిస్తే, డాక్టర్ల సూచనల ప్రకారం వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని, ప్రాథమిక దశలో ప్రాథమిక వైద్య సేవలు పొందితే ఆరోగ్యంగా ఉంటారని మహిళలందరికీ భరోసా కల్పించారు.

## రవాణా వ్యవస్థను.. పటిష్టం చేయాలని సిపిఎం సంతకాల సేకరణ



**అంబర్ పేట్, ఆగస్ట్ 3 (నిఘా న్యూస్):** నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ అంబర్ పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం చే నంబర్ బస్ స్టాప్ లో ప్రయాణికులకు కరపత్రాలు పంచుతూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.మహేందర్ మాట్లాడుతూ దేశంలో వేగంగా విస్తరిస్తున్న నగరాలలో హైదరాబాద్ నగరం కూడా ఒకటనీ,కానీ ఈ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి త్రిబుల్ ఆర్ వరకు విస్తరించినటువంటి నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ అంత మాత్రమే ఉండడంతో, ప్రవేట్ వాహనాలు కొనుగోలుతో రద్దీ పెరిగి ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ జాములు ఒకవైపు,శబ్ద కాలుష్యం, వాహనాల పొగా కాలుష్యం, పొల్యూషన్ తదితర సమస్యలతో నగర వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం వల్ల ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అంబర్ పేట్ జోన్ కమిటీ సభ్యుడు జి.రాములు, బి.సుబ్బారావు, షబానా, వరలక్ష్మి, జనార్ధన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో.. మాటల గారడి చేస్తున్న ముఖ్యమంత్రి



**అడ్డగూడూరు, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలం కేంద్రంలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఉద్యోగ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిట్టనిలువునా ముంచుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో దగ్దం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మట్లాడుతూ ఎన్నికలల్లో గెలవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను రెచ్చ గొట్టి, లైబ్రరీల వెంట తిరిగి ఉద్యోగ క్యాలెండర్ వేస్తామని చెప్పి నిన్న అసెంబ్లీలో జాబ్ లు, లేని జాబ్ క్యాలెండర్ ప్రకటన చెయ్యడం జరిగింది. కనిసం ఒక ఉద్యోగంలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయని చెప్పకుండా నోటిఫికేషన్ లకు తెదిలు ప్రకటించకుండా ఆర్హత టెట్ పరీక్షలను కూడా ఉద్యోగ క్యాలెండర్ లో ప్రకటించడం వారి అవివేకనికి నిదర్శనం. యుపిఎస్సి తరహాలో ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఉద్యోగ క్యాలెండర్ కు చట్టబద్దత కల్పిస్తామని చెప్పి ఏలాంటివి లేకుండా కేవలం నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దిష్టి బొమ్మ దగ్దం చెయ్యడం జరిగింది. కార్యక్రమములో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు బాలెంల బాబు మహాజన్, గూడెపు పరమేష్, బాలెంల అరవింద్, గూడెపు నరేష్, గూడెపు పరమేష్, బాలెంల పరశు రాములు, తాళ్లపెల్లి కృష్ణ, నిమ్మల వెంకన్న, కుతాటి గణేష్ పాక మల్లయ్య,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

### పట్టణ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్

**సంగారెడ్డి, ఆగష్టు 3 (నిఘా న్యూస్):** విద్యార్థులు,యువత గంజాయికి ,డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సదాశివపేట పట్టణ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ అన్నారు. శనివారం భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య ఆద్వర్యంలో భవిత జూనియర్ కళాశాలలో గంజాయి డ్రాగ్స్ నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం అనే అంశంపై సదస్సు నిర్వించారు. సదస్సు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనేక మంది యువత కాలేజీ విద్యార్థులు కా గంజాయికి డ్రగ్స్ కు అలవాటు పడి బానిసలుగా మరుతున్నారని పేర్కొన్నారు. మంచి భవిష్యత్తును కోపోతున్నారని అన్నారు.ఎవరు మత్తు పదార్థాలకు లోనూ కాకుడదని సూచించారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవోద్దని తెలిపారు.ఉన్నత చదువులకు దూరమవుతూ ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భార మవుతున్నారని అన్నారు. జిల్లాలో కానీ సదాశివపేట పట్టణంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్ కదలికలు కనిపించిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని సూచించారు.యువత విద్యార్థులు భవిష్యత్తును తమ పే దృష్టి సారించాలని తెలిపారు.ఉపాధి కోసం ప్రయత్నాలు చేయాలనన్నారు. సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. డివైఎఫ్ఐ యువజన సంఘం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పట్టణాల్లో గ్రామాల్లో యువత విద్యార్థులు గంజాయి డ్రగ్స్ కు బానిసలై ఆరోగ్యాలను పాడు చేసుకొట్టు తమ కుటుంభాలకు భా రమవుతున్నారని తెలిపారు. చెడు వ్యసనాలు ఏళ్ల వేళల్లో దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలన్నారు. ఆరోగ్యంగా సంరక్షణ ప్రథమ కర్తవ్యం కావాలన్నారు. యువత మంచి ప్రయాణం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి



చెందుతుందని అన్నారు. అనంతరం డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్, యువత చేతుల్లో ఉందని అన్నారు. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యం అవసరమని తెలిపారు. దేశ ప్రగతి ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువతలో ఉండాలని అన్నారు.సమాజ హితం కొరే విధంగా యువత చర్యలు ఉండాలని పేర్కొన్నారు.యువత కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో మునిగి తెలు టున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు.తమ విలువైన జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగాన్ని కూకటి వేళ్ళతో పెకిలిం చాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని యువతకు పిలుపు నిచ్చారు. డ్రాగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అందరు కృషి చెలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు నిరోధించే విధంగా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.




మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు,యాజమాన్యాలు అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమి వేయడం సాధ్యమేనన్నారు. అవుతుందని, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం మాట్లాడుతూ విద్యార్థులు, యువత గంజాయి డ్రగ్స్ కు బానిసలు కాకుండా మంచి ఉన్నతమైన చదువులు చదివి సమాజ అభివృద్ధికి పునాదులు వెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ భవిత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలరాజ్, డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి రాజు రవి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు సాయి శివ గోవర్ధన్ యూసుఫ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి

### ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**భైంసా, ఆగష్టు 3 (నిఘా న్యూస్):** మున్నూరు కాపు సంక్షేమానికి తన వంతుగా పాటుపడతానని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సంఘ భవనం కోసం స్థలం ఇవ్వాలని, భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కలిసి సత్కరించిన సందర్భంగా మాట్లాడారు. కుల సోదరులందరూ కలిసికట్టుగా ఉండి సంఘ బలోపేతానికి పాటుపడాలన్నారు. గత పాలకులు బీసీ సంక్షేమాన్ని విస్మరించారని, తన హాయంలో బీసీ కులాల సంక్షేమానికి పాటుపడడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సమితి అధ్యక్షులు ఎనపోతుల మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల గోపాల్, గౌరవాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్, సలహాదారులు డాక్టర్ అల్లం పోశెట్టి, అడ్వకేట్ మురళిధర్, పురస్తు గోపాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



**జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ శనివారం అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం పై ఆయన అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అస్టెన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, ఇంజనీరింగ్, యుసిడి, యుబిడి, సానిటేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.**

*-అంబర్ పేట్, ఆగస్ట్ 3 (నిఘా న్యూస్):*

## రహదారిపై వరి నాట్లు వేసి నిరసన తెలిపిన తండా వాసులు

**మనోహరాబాద్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ జాతీయ రహదారి 44 నుండి కూచారం-ఢిల్లాయి-తండ రోడ్డుకు గత ప్రభుత్వం కోటి 8 లక్షలు మంజూరు చేసిన ఇంతవరకు రోడ్డు పనులను ప్రారంభించక పోవడంతో తండా వాసులు బురదలో నడుచుకుంటూ అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల దారి పూర్తిగా రాకపోకలకు ఇబ్బందికరంగా తయారైంది. పొద్దున పాఠశాల పిల్లల కోసం వచ్చే వాహనాలు రోడ్డు పూర్తిగా బురద మయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు అవస్థలు పడుతున్నారు. రోడ్డు అస్తవ్యస్తన్ని చూసిన గ్రామస్తులు మంజూరైన రోడ్డును వేయక పోవడంతో బురదలోని వరి నాట్లు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. గత సంవత్సరం బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక కోటి 8 లక్షల రూపాయలు మంజూరు చేయగా పనులను మొదలు పెట్టకపోవడం శోచనీయం. ఈ రోడ్డే కాకుండా గజ్వేల్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పథకాలకు దాదాపు 100 కోట్ల



రూపాయలు మంజూరు చేయగా, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కూచారం గ్రామస్తుల పోచారం తండా వాసులు కోరుతున్నారు.

## వనమహోత్సవంలో ఈత మొక్కలు నాటాలి



**ముథోల్, ఆగష్టు 3 (నిఘా న్యూస్):** వనమహోత్సవంలో భాగంగా గౌడ కులస్తులు ఈత మొక్కలను నాటాలని ఎక్సైజ్ ఎస్సై గజేందర్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో వనమహోత్సవంలో భాగంగా ముథోల్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద ఈత మొక్కలను శనివారం నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలో చెరువు గట్లపై ప్రభుత్వ ఖాళీ భూముల్లో, వాగు ఒడ్డుల పైన మొక్కలను నాటాలని సూచించారు. స్వేచ్ఛమైన కల్లు కోసం ఈత మొక్కలు పెంపకం తప్పనిసరి అన్నారు. ఈకార్యక్రమంలో ముథోల్ నియోజకవర్గం మోకుదెబ్బ గౌడ సంఘం సెక్రటరీ ఆకుల అంజి గౌడ్, ఎక్సైజ్ కానిస్టేబుల్ అక్తర్, కృష్ణమోహన్, అశోక్, గౌడ సంఘం సభ్యులు వెంకటేష్ గౌడ్, సాయిబాబా, దేవగౌడ్, ప్రవీణ్ గౌడ్, పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తు బాధితులను ఆదుకోండి




### ఖమ్మంలో సీపీఐ విరాళాల సేకరణ

**ఖమ్మం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** ప్రకృతి విపత్తు బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని సిపిఐ ఖమ్మంజిల్లా సమితి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసింది. కేరళ రాష్ట్రంలోని వాయినాడ్లో ప్రకృతి విపత్తు కారణంగా వందలాది మంది ప్రాణాలు కోల్పోగా వేలాది మంది నిరాశ్రయులైన విషయం విధితమే. బాధితులను ఆదుకునేందుకు శనివారం సిపిఐ ఆధ్వర్యంలో నగరంలో విరాళాలను సేకరించారు.రెండు, మూడు బృందాలుగా ఏర్పడి విరాళాలను సేకరించారు.ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో మునుపెన్నడు కనీవిని ఎరుగని రీతిలో ప్రకృతి విపత్తు సంభవించిందని వందలాది మంది సజీవ సమాధి అయ్యారన్నారు.ఈ విపత్తుకు యావత్ దేశం స్పందించిందని ఎవరికి తోచిన రీతిలో వారు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఖమ్మం జిల్లా నుంచి కూడా వాయినాడ్ బాధితులకు ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని దాతలు ముందుకు వచ్చి బాధితులకు ఆర్థిక సాయం అందించాలని హేమంతరావు, ప్రసాద్ లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, మహ్మద్ సలాం, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, రావి శివరామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నూనెశశిధర్, ప్రతానపు రామనాథం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సున్నం రాజయ్య ఆశయాలను సాధిస్తాం



**ఎటపాక, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య వర్ధంతి సభ ఎర్రబోరులో ఇరప సత్యం అధ్యక్షతన జరిగింది. తొలుత సున్నం రాజయ్య చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి ఐ వి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను కాపాడుతూ ప్రజలందరి కోసం నిరంతరం కష్టపడి పనిచేశారని, సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధి అంటే ఎలా ఉండాలో నిరూపించిన వ్యక్తి సున్నం రాజయ్య అని కొనియాడారు. ముంపు వలన అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రాత్రనక పగలనకా సేవలు చేస్తూ ప్రభుత్వం మెడలు వంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసే వాడని ఆయన గుర్తు చేశారు. సున్నం రాజయ్య స్ఫూర్తితో ప్రజా సేవ చేస్తూ, పార్టీని బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకా అర్జున్, పి.బాలకృష్ణ, బుద్ధుల భద్రయ్య, జి హుస్సేన్, సోయం వీరమ్మ, పొడియం రత్తమ్మ, బండారు స్టాలిన్, నూతలపాటి సుధాకర్, తోట శ్రీను, పసుపులేటి ప్రవీణ్, తాటి అశోక్, పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో ఎమ్మార్పీఎస్ సంబరాలు



**పహాడిషరీఫ్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టులో జడ్జిమెంట్ మాదిగ ఉపకులాలకు అనుకూలంగా రావడం జరిగింది. ఈ సందర్భంగా మా సొంత గ్రామం శ్రీరామ్ కాలనీ జల్ పల్లిలో పెద్దలు చిన్నలు యువకులు స్వీట్లు పంచుకొని బాణసంచార పేల్చి ఆనందం వ్యక్తం చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాల పోరాట ఫలితం ఈ రోజుకు నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ కాలనీ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నాయకురాలు సంధ్యా మాదిగ చల్లబద్రమ్మ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాంజాల నరసింహ మాదిగ గద్దల రవీందర్ మాదిగ రావుల గళ్ళ యాదగిరి మాదిగ ఎమ్మార్పీఎస్ జలపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ యాంజాల శివకుమార్ మాదిగ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్రంపల్లి దానయ్య మాదిగ యాంజాల అర్జున్ మాదిగ తొండపల్లి బాల్రాజ్ మాదిగ చెన్నం రాజేష్ మాదిగ చెనగల జగన్ రాజ్ మాదిగ దనపొల్ల శ్రీనివాస్ మాదిగ తొండపల్లి నరసింహులు మాదిగ గుర్రంపల్లి మల్లేష్ మాదిగ ఆవుల రేణుక మాదిగ హరి ప్రసాద్ మాదిగ చెన్నం శివకుమార్ మాదిగ కవిత మాదిగ జయ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫైర్-2024 సమ్మిట్



- **వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధుల బృందం**
- **ఇంటర్నేషనల్ క్యాంపస్ కనెక్ట్ సంస్థ**

**తిరుపతి, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** భారతదేశంలోనే పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ఇంటర్నేషనల్ క్యాంపస్ కనెక్ట్ సంస్థ తిరుపతిలో మొట్టమొదటిసారిగా గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫైర్-2024 సమ్మిట్ ఏర్పాటు చేసింది. ఈ సంస్థ డైరెక్టర్ నరసింహ ఆధ్వర్యంలో ప్రపంచంలోని 100 కంపెనీలకు చెందిన ప్రతినిధులు బృందం పలువురు హాజరయ్యారు. స్థానిక తిరుపతి కెన్సెస్ హోటల్లో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్,-2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్.అప్పారావు, శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ రిజిస్టర్ రజిని, సినీ పరిశ్రమ ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ ఐటీ కంపెనీ సీఈఓ వంశీ రాయల, అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఇండియా కోఆర్డినేటర్ సూర్యచంద్రారెడ్డి పలువురు ప్రముఖులు వివిధ దేశాలు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధుల బృందం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమ్మిట్ ను ఉద్దేశించి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ అప్పారావు మాట్లాడుతూ గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫైర్-2024 సమావేశాన్ని తిరుపతిలో నిర్వహించడం ద్వారా ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లే అవకాశం కలుగుతుందన్నారు. మొదటిగా వారి తల్లిదండ్రులకు ఉన్నత చదువులపై అవగాహన కల్పించడం ద్వారా వారి పిల్లలను మంచి ఉన్నత చదువులతో పాటు మంచి ఉద్యోగాల్లో స్థిరపడేందుకు ముఖ్య కారకులు అవుతారని తెలిపారు. గతంలో అయితే విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువుకొని దిక్కుతోచని స్థితిలో విదేశాలకు వెళ్లి పెట్రోల్ బంకులు హోటల్లో పనిచేసే దుస్థితి ఏర్పడుతున్న నేపథ్యంలో ఐసీసీ డైరెక్టర్ నరసింహ ఆధ్వర్యంలో ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ సమావేశం ద్వారా విద్యార్థిని విద్యార్థులు మంచి ఉన్నత చదువులతో పాటు మంచి ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశం ఉందన్నారు. తిరుపతి తో పాటు విజయవాడ వైజాగ్ వంటి మహా నగరాల్లో మరిన్ని సమావేశాలను ఏర్పాటు చేస్తే ఏపీలోని విద్యార్థిని విద్యార్థులు విదేశాల్లో రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తునికాకు కట్ట కూలీ బకాయిలు చెల్లించండి

### నెల్లిపాక రేంజ్ ఆఫీసర్ కు ఆదివాసీల వినతిపత్రం



**ఎటపాక, ఆగష్టు 3 (నిఘా న్యూస్):** 2024 సీజన్ తునికాకు సేకరణ కట్ట డబ్బులు చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో తునికాకు కార్మికులు నెల్లిపాక రేంజ్ ఆఫీసర్ కు వినతిపత్రం సమర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి ఐ వి మాట్లాడుతూ ఉపాధి హామీ డబ్బులు రాక, తునికాకు సేకరణ కట్ట కూలీ రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, కావున తక్షణమే పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని రేంజ్ ఆఫీసర్ ను కోరారు. 2012 నుండి పెండింగ్లో ఉన్న తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని కోరారు. దీనికి అధికారులు స్పందిస్తూ పది రోజుల్లో పూర్తి బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు కాకా అర్జున్ దొర, బుద్దుల భద్రయ్య, ఇరపా సత్యం, తునికాకు కార్మికులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ ఆసుపత్రిలో టీఎన్జీవోస్ కార్యదర్శి అన్నదానం



**హైదరాబాద్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో శనివారం మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో టీఎన్జీఎస్ కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్ సమక్షంలో సుమారు 500 నిరుపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమంలో కస్తూరి వెంకట్ మాట్లాడుతూ దానంలో అతి గొప్పదానం అన్నదానం, ప్రతినెల నాలుగు సార్లు పేదలకు అన్నదానడం చేయడం, దేవుడు ముజీబ్ కి ఇచ్చిన గొప్ప వరం. కీర్తిశేషులైన తల్లిదండ్రుల పేరు మీద సేవా కార్యక్రమం నిర్వహించడం కేవలం ముజీబ్ కే వరిస్తుంది. కుటుంబ సభ్యుల మనోధైర్యం, జిల్లా కార్యవర్గ సభ్యుల అంకిత భావంతో, ముజీబ్ తలపెట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందని ప్రశంసించారు. కార్యక్రమంలో కేంద్రం సంఘ స్పోర్ట్స్ సెక్రెటరీ బొల్లిగిద్ద శంకర్, జిల్లా నాయకులు కే.ఆర్.రాజ్ కుమార్, ఖాలేద్ అహ్మద్, వైదీక్ శాస్త్ర, ఏపీఆర్ఓ మొహమ్మద్ వహీద్, ఆసుపత్రి సభ్యులు శివ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో తల్లిపాల వారోత్సవం



**లోకేశ్వరం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** తల్లిపాలలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని బిడ్డ మనుగడకి తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని అంగన్వాడీ టీచర్ ఫారానా తెలిపారు. శనివారం లోకేశ్వరం మండలం బామిని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాలు వారోత్సవాన్ని నిర్వహించారు. బాలింతలకు, గర్భిణులకు తల్లి పాల విశిష్టతను వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం. అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి. తల్లి పాల ల్లో వివిధ రకాల పోషకాలుంటాయి.అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయి. అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్ పోసాని, ఐకేపీ శారద, వంశీ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### కార్పొరేటర్ పల్లం పద్మ



**వరంగల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 5 నుండి 9 వరకు జరుగుతుందని అందులో ప్రజలందరూ పాల్గొనాలని శనివారం 32 డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ కోరారు. డివిజన్లోని కమిటీలు ఆశాలు ఆర్పీలు అంగన్వాడీలు, శానిటేషన్ సిబ్బంది డివిజన్ నాయకులు ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ ముజమ్మిల్ వార్డ్ ఆఫీసర్ రాజేశ్వరి హెల్త్ ఆఫీసర్ మోహన్ రావు జవాన్ ఓరుగంటి జీవన్ అంగన్వాడి ఆర్పీలు ఆశాలు పాల్గొన్నారు.

# తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధక శక్తి

### దమ్మపేటలో తల్లిపాల వారోత్సవం



**దమ్మపేట, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** తల్లిపాలే బిడ్డకు క్షేమమని బిడ్డ పుట్టగానే వెంటనే మురిపాలు తాగించినట్లయితే అవి రోగనిరోధక శక్తినిస్తాయని మల్లారం సెక్టార్ సూపర్వైజర్ సాలమ్మ అన్నారు. దమ్మపేట మండలం ఒకటో నెంబర్ అంగన్వాడి కేంద్రంలో శనివారం జరిగిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని వివరించారు ,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల ఒకటో తేదీ నుంచి వారం రోజులు పాటు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా తల్లులు పిల్లలతో తల్లిపాల వారోత్సవం ప్రాముఖ్యత గురించి ఆమె వివరించడం జరిగింది, తల్లిపాలు బిడ్డ తాగటం వలన భవిష్యత్తులో షుగర్ ఉభయ కాయం క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా ముర్రిపాలలో అంతటి రోగ నిరోధక శక్తి ఉంటుందని సాలమ్మ అన్నారు.

# దివ్యాంగుల కేంద్రాన్ని సందర్శించిన జడ్జి

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్
### అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ చందన



**వలిగొండ, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలోని సాధన మానసిక దివ్యాంగుల సంస్థను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, చందన సందర్శించడం జరిగింది. ఉన్నవారికి వసతులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల వారికి సేవలు చేసిన సంస్థను కొనియాడారు మరింత ఎక్కువమందికి సేవల్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి వెంకట్ రెడ్డి ప్యానల్ లాయర్, బార్ అసోసియేషన్ కోశాధికారి, సాయిదిప్ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ బాధ్యులు,కోర్టు సిబ్బంది పోలీసులు సంస్థ బాధ్యులు మీనాక్షి, కందుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ.. కార్మిక సంఘం ఐనవోలు మండల కమిటీ

**వరంగల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** వరంగల్ ఉమ్మడి జిల్లాలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో ఐనవోలు మండల పరిధిలోని గ్రామాల్లో నుండి భవన నిర్మాణ కార్మీకులందరూ కలిసి మండల సమావేశం ఏర్పాటు చెసుకోవడం జరిగింది. ఈ సమావేశం లో హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి, నర్రా నరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిలుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కే.అలీ రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇంఛార్జి, పంకెర్ల కుమారస్వామి యాదవ్, ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, హాజరై కార్మికులు నుద్దేశించి మాట్లాడుతూ సంఘం చేసిన పోరాటాల ఫలితంగా వచ్చిన విజయాలను వివరించారు. అనంతరం ఐనవోలు మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షులు మూలవీర నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కమిటీ మన సంఘం నిబంధనలకు కట్టుబడి ఉండాలని కార్మికుల కోసం నిరంతరం కృషి చేయాలని ప్రతి నెలా 20 తేదిన మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి సంవత్సరం సంఘం సభ్యులు కార్మికులు సభ్యత్వం తప్పకుండా తీసుకోవాలని, బి ఎన్ ఆర్ కె ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్నా ఏ పిలుపు ఇచ్చినా ముందు వరుసలో ఉండీ పోరాటాలకు



సిద్ధంగా ఉండాలని, మన వేల్ఫర్ బోర్డును కాపాడుకోవాలని, దొంగ లేబర్ కార్డులను ఇప్పించే వారిని పట్టుకోవాలని, దొంగ లేబర్ కార్డులను తొలగించేంత వరుకు పోరాటం చెయ్యాలని పిలుపిచ్చారు.ఐనవోలు మండల కమిటీ ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు, మొటక సత్తయ్య, ఉపాధ్యక్షులు,నీరటి కుమారస్వామి, మహమ్మద్ భాష, జున్ను సారయ్య, ప్రధాన కార్యదర్శి, ఇండ్ల క్రృష్ణా, కార్యదర్శులు కట్కూరి చంద్రమౌళి ముంజ మల్లేశం,జిట్టాబోయిన ప్రభాకర్, ప్రచార కార్యదర్శిలు, లింగాల లక్ష్మణ్, కాయిత రాజు, కోశాధికారి గుండె శ్రీనివాస్ కార్యవర్గపాల్గొన్నారుపాల్గొన్నారు సభ్యులు, పిట్టల సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భవన నిర్మాణ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# పూడూరును పంచాయతీగానే కొనసాగించాలి

### మాజీ సర్పంచ్ బాబు యాదవ్

**మేడ్చల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** పూడూరు గ్రామాన్ని మేడ్చల్ మున్సిపాలిటీ ఆ తర్వాత జీహెచ్ఎంసిలో కలపొద్దని కోరుతూ శనివారం మాజీ సర్పంచ్ బాబు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 26వ తేదీన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ మేమో 5924/ఏమ్ఏ 2024 ద్వారా జారీ చేసిన ఉత్తర్వులలో జీహెచ్ఎంసి పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న గ్రామాలను జీహెచ్ఎంసిలో కలుపుతున్నట్లు తెలిపారని అన్నారు. పూడూరు గ్రామం ఔటర్ రింగ్ రోడ్డుకు బయట ఉందని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయం తీసుకోలేదని తెలియజేశారు.గ్రామపంచాయతీలో ఇటీవల మహిళా గ్రామ సభ పేరుతో స్వయం సహాయక సంఘాల లోన్స్ గురించి సమావేశం ఏర్పాటు చేసి విలీనం గురించి తీర్మానం చేశారని గుర్తుచేశారు. సమావేశంలో కొద్దిమంది



మహిళలు మాత్రమే పాల్గొన్నారని వివరించారు. మెజార్టీ గ్రామ ప్రజలు ఎవరు ఈ సమావేశంలో పాల్గొనలేదని చెప్పారు.గ్రామపంచాయతీ పాలకవర్గ సమయం ముగిసిన తర్వాత ఇట్టి తీర్మానాన్ని తెలియజేశారు. పూడూరును గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని లేని పక్షంలో తమ అభ్యంతరాలను పరిగణనలోకి కోరారు.

# ఓ కుటుంబంపై దాడి కేసులో 13 మంది అరెస్టు

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి

**పెబ్బేరు, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిళ్ళ గ్రామానికి చెందిన మోతే చింతలయ్య కుటుంబ సభ్యులపై దాడి చేసిన సంఘటనలో చెలిమిళ్ళ గ్రామానికి చెందిన గగనం మహేష్ తో పాటు కర్నూలుకు చెందిన 13 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి చెలిమిళ్ళ గ్రామానికి చెందిన మోతే చింతలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు,దర్యాప్తు అనంతరం 19మంది నిందితులపై కేసు నమోదు చేసి 13 మంది నిందితులను రిమాండ్ పంపించినట్టు తెలిపారు. వివరాల్లోకి వెళితే.మోతే చింతలయ్య ఇంటి పక్కన రోడ్డు పక్కన ఉన్న ఉన్న కంచెను ఆటతో తగిలిస్తున్నాడని అడగగా గగనం మహేష్ అతని తండ్రి రామస్వామి నానా బూతులు తిడుతూ అతనితో దాడి చేశారు. ఇట్టి విషయంపై పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుందాం అని పిలిచిన రాకుండా వారిపై కక్ష పెంచుకొని దాడి చేసి కొట్టాలని ఉద్దేశంతో మహేష్ తన తండ్రి రామస్వామి మరి రామస్వామి అన్న కొడుకులు ఆయన బీముడు హరికృష్ణ మహేష్ బాబు కర్నూలుకు చెందిన వ్యక్తులను పిలిపించి దాదాపు 15 మంది వ్యక్తులు కలిసి గురువారం రాత్రి కట్టెలను తీసుకొని మాపై దాడి చేశారు. మాకు రక్తపు గాయాలయ్యాయని బాధితులు తెలిపారు ఈ విషయంపై 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి విచారణ జరిపారు. ఇంత కేసు విషయంలో 19 మంది నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆరు మంది పారారులో ఉండగా 13 మందిని రిమాండ్ పంపించిన ఎస్సై తెలిపారు. మిగతా వారిని త్వరలో పట్టుకొని వారిని కూడా రిమాండ్ కు పంపిస్తామని ఎస్ఐ తెలిపారు.

# మజ్దూర్ యూనియన్ లో చేరిన జిట్టా రాజలింగం

**వరంగల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** వరంగల్ ఉమ్మడి జిల్లాలోని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ లోకి రైల్వేస్ ఉద్యోగుల సంఘ్ కు చెందిన కీలక ముఖ్య నాయకుడు జిట్టా రాజలింగం చేరారు. శనివారం కాజిపేట లోని మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో డివిజన్ సెక్రటరీ పీ రవీందర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు కె శ్రీనివాస్ సమక్షంలో రాజలింగం మజ్దూర్ యూనియన్ లో చేరారు. రాజలింగం ప్రస్తుతం కాజిపేటలో డీజిల్ లోకో షెడ్ కార్మికుల కు సంఘ్ తరపున అసిస్టెంట్ సెక్రటరీ గా ఉన్నారు. మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు, డివిజన్ సెక్రటరీ కె శ్రీనివాస్, పీ.రవిందర్, రాజలింగంకు మజ్దూర్ యూనియన్ సభ్యత్వం ఇచ్చి యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కార్మికుల సంక్షేమం, భద్రత కోసమే మాజ్దూర్ యూనియన్ పనిచేస్తుంది అని అన్నారు. రాజలింగం లాంటి కార్మిక నాయకులు యూనియన్ లో చేరటం వల్ల కార్మికుల హక్కుల పై పోరాటాన్ని



ఉధృతం చేయవచ్చని అన్నారు. జిట్టా రాజలింగం మాట్లాడుతూ కార్మికుల అహర్నిశలు అలుపెరగని పోరాటాలు చేస్తున్న మజ్దూర్ యూనియన్ లో చేరటంగర్వంగా ఉందని అన్నారు. మజ్దూర్ యూనియన్ నాయకత్వ ఆదేశాల మేరకు రైల్వే కార్మికుల పక్షాన పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ కో ఆర్డినేటర్ సదానందం, సెక్రటరీ వేదప్రకాశ్, చైర్మన్ జానీ మియా, యూనియన్ నాయకులు, రైల్వే కార్మికులు ఉన్నారు.

# ఆత్మవిజ్ఞానమే ఆనందానికి మూలం

- తితిదే ధర్మ ప్రచార పరిషత్ నిర్వాహకులు డా. మల్లు వేంకటరెడ్డి
- ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**బనగానపల్లె, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** శాశ్వతమైన ఆనందాన్ని చేకూర్చి, జీవన్ముక్తులను చేసేది ఆత్మ విజ్ఞాన మార్గమని, అటువంటి ఆత్మ విజ్ఞాన మార్గాన్ని అందరూ అందుకున్నపుడే ప్రపంచం స్వర్గంలా తులతూగు తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బనగానపల్లె మండలం, యనకండ్ల గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం నందు మంగళవారం ప్రారంభమైన ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దవరం చిన్న గోవిందు, ఉప సర్పంచ్ బొబ్బల గోపాల్ రెడ్డి, పెద్ద పుల్లారెడ్డి గారి మహేశ్వర



రెడ్డి, సత్సంగ ప్రముఖ్ వడ్డే చిన్నశివన్న, అర్చకులు సానం బాల సుబ్బయ్య, పెండెకంటి శివరాముడు, సానం బాల తిమ్మయ్య, దాట్ల శ్రీరాములు, మంటి వీరయ్య, ఈడిగ కృష్ణయ్య గౌడ్, పైరెడ్డి నాగేశ్వర రెడ్డి, గంగినేని శేషన్న, దాట్ల జానకి రాముడు, బాణాల రామసుబ్బయ్య , మంటి వెంకటేశ్వర్లు, కామినేని రాములమ్మ, రేగటి రమణమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను సాధించాలి

### అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండు రంగారెడ్డి

**అమీన్ పూర్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ టిపిఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని కాళీ జాగాలు, పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలో మొక్కల పెంపకానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆర్ఓ మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ




గోపాల్, నవనిత జగదీష్, మంజుల ప్రమోద్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజ్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, చౌటకూరి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకలు తల్లారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో స్కై వాక్ ఎక్సలెటర్ ను ప్రారంభించిన ఏసీపి



**ఉప్పల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్డులో ఉప్పల్ మెట్రో స్టేషన్ ఇరువైపులా ఉన్న స్కైవాక్ ఎక్సలెటర్స్ ను మల్కాజ్గిరి ట్రాఫిక్ ఏసిపి ఎం.శ్రీనివాస్ రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్కైవాక్‌ను వినియోగించుకోవాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు ప్రమాదాలు జరగకుండా స్కై వాక్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. కొన్నాళ్లపాటు ఎక్స్ లెటర్స్ పని చేయకుండా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డ విషయాన్ని హెచ్ఎండి అధికారులకు తెలియజేశామని తెలిపారు. ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ విధిగా ప్రజలు స్కై వాక్ ను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది తొందరగా వెళ్లాలన్న ఉద్దేశంతో రోడ్లు ప్రమాదకరంగా దాటుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఇన్చార్జ్ కృష్ణ కుమార్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన భరతనాట్య ప్రదర్శన



**ఉప్పల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో కుమారి నేహా సింగ్ శిష్య బృందంచే శనివారం ఉప్పల్ మినీ శిల్పారామం లో ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. పుష్పాంజలి, అలరిపు, గణేశా కౌతం, జతిస్వరం, పార్వపతే శంభో., కృష్ణ భజన, గణేశా పంచరత్న, శ్రీరామ చంద్ర, శివ పంచాక్షరీ, అభంగ్, అయిగిరినందిని, కావడి చిందు తిల్లాన అంశాలను కుమారి నేహా సింగ్, జెస్విత, జ్యోస్నా , శ్రీష్టి అనీష్, శ్రీవిద్య అనీష్, స్వీకృతి, లాస్య, తరుణశ్రీ, జాహ్నవి, అనన్య, హంసిని, హంసిక, హిరణ్మయి స్వంతమయి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో... డ్యూయల్ డెస్క్ పంపిణీ



**పాలకుర్తి, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కేజీబీవీ లో ఇంటర్ విద్యార్థులకు 45 డ్యూయల్ డెస్క్ పంపిణీ చేశారు, టెన్త్, ఇంటర్ లో మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారం, మెమోటోలు అందించిన ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,, మహాత్మ హెల్పింగ్ హాండ్స్, వ్యవస్థాపకుడు గంట రవీందర్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలలో వెలకట్టలేని పోషక విలువలు



**ధర్మపురి, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలోని కొత్తపల్లి,పెరుకపల్లి, మల్లాపూర్,కమ్మర్ ఖాన్ పేట్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం, తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ జయ, ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాస్, ఏఎన్ఎం కె.మురునాలిని ఆశ వర్కర్ కె.పద్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాండ్లీ గ్రామంలో లక్ష్మీనరసింహా స్వామి పూజలు



**లోకేశ్వరం, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలోని మహిమ గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి శనివారం గ్రామస్తులతోపాటు వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి మొక్కులు చెల్లించుకుంటున్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారి వేణుగోపాల్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న వారికి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటారని కొలిచే భక్తులకు కొంగుబంగారమై కోరిన కోరికలు తీరుస్తున్నాడని అన్నారు. రాయపూర్ కాండ్లీ గ్రామస్తుల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి సత్యనారాయణ వ్రతాలు, నవగ్రహ, శని దోష, పూజలు, ప్రత్యేకంగా నిర్వహిస్తారని కోరికలు తీరుస్తున్నాడని గ్రామస్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# నిబంధనల ప్రకారం ప్రకారం ఎల్ఆర్ఎస్ పూర్తి చేయాలి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



సంగారెడ్డి, ఆగష్టు 3 (నిఘా న్యూస్): ప్రభుత్వం సూచించిన మార్గ దర్శకాల ప్రకారం ఎల్ అర్ ఎస్ దరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ల తో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2025 నాటికి ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా ముందస్తుగా దరఖాస్తుల పరిశీలనచేయాలన్నారు. 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తిచేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కొరకు ప్రత్యేక బృందాల ఏర్పాటు. రాబోయే 3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఎల్ .ఆర్.ఎస్ పక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వేరు వేరు జిల్లాల నుండి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని తెలిపారు.

## విద్యార్థి దశ నుండే.. నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### ఇందిరా హైస్కూల్ వేడుకలలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, ఆగష్టు 3 (నిఘా న్యూస్): కాప్రా సర్కిల్ పరిధి నాచారం డివిజన్ లోని ఇందిరా హై స్కూల్ లో విద్యార్థులకు పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యేతో బండారి లక్ష్మారెడ్డి తో పాటు నాచారం కార్పొరేటర్ శాంతి, నాచారం ఎస్ఐ మెహబూబ్ అలీ ముఖ్య అతిధులుగా హాజరై విద్యార్థులకు బ్యాడ్జెస్, స్లాసెస్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభించారు. చిన్న తనం నుండి విద్యార్థులకు నాయకత్వం లక్షణాలు ఎంతో అవసరం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ అన్వర్ మోహిను ద్దీన్, అఫ్సర్ మోహినుద్దీన్, ప్రిన్సిపాల్ షేహనాజ్ బేగం, వైస్ ప్రిన్సిపాల్ అయేషా, శేఖర్, టీచర్స్, పేరెంట్స్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృషి హైస్కూల్ లో ఫ్రెండ్ షిప్ డే సంబరాలు



కుత్బుల్లాపూర్, ఆగష్టు 3 (నిఘా న్యూస్): విద్యార్థులు స్నేహితులతో గడపడం ద్వారా ఎంతో సంతోషకరంగా ఉందన్నారు విద్యార్థులు పరస్పరం ఫ్రెండ్ షిప్ డే బ్యాండ్లు కట్టుకొని, స్నేహానికి ప్రతీకలుగా శుభాకాంక్ష కార్డులను పంపిణీ చేసారు. స్నేహతత్వం గురించి పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాఠశాల కరస్పండెంట్ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్నేహం అనేది జీవితంలో ఒక గొప్ప బంధం అని అది మనలో సహనం, సహకారం, ప్రేమను పెంపొందించడానికి సహాయ పడుతుందని విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు స్నేహం విలువ స్నేహితుల మధ్య సోదర భావాన్ని ఎలా పెంపొందించుకోవాలని సూచనలు అందించారు. విద్యార్థులు ఈ వేడుకలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు స్నేహం, ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారు వారందరికీ మధురమైన జ్ఞాపకాలను అందించింది.

## చోడవరంలో 50.. పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేయాలి



చోడవరం, ఆగష్టు 3 (నిఘా న్యూస్): సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని ఆరోగ్య కేంద్రానికి జనరేటర్ ఏర్పాటు చేయాలని అంబులెన్స్ ను వెంటనే రిపేర్ చేయాలని, దీర్ఘకాలిక వైద్య సిబ్బంది వెంటనే బదిలీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న మండల కార్యదర్శి ఎస్వీ.నాయుడు డిమాండ్ చేశారు. శనివారం నాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. సామాజికఆరోగ్య కేంద్రాన్నిశనివారం పరిశీలించారు.

## మెడిసిటీ ఆసుపత్రిలో.. తల్లిపాల వారోత్సవాలు




మేడ్చల్, ఆగష్టు 3 (నిఘా న్యూస్): మేడ్చల్ మండలం రాజ బొల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని మెడిసిటీ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలను జీఎం.సత్యంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్వైజర్ సుష్మలత మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు భాగంగా మెడిసిటీ ఆసుపత్రిలో అంగన్వాడి ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించిన తల్లిపాల విశిష్టతను, ప్రాముఖ్యతను తెలిపారు. నవజాత శిశువు కు తల్లిపాలు అనేది ఎంతో శ్రేష్టమైనవని, ఆరోగ్యకరమైనవని అన్నారు. ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు అత్యంత ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్ గౌడ్, అంగన్వాడి ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మంగమ్మ, సునీత నాగరాణి, శ్రీలత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష ఆదేశాల మేరకు ప్రతి సోమవారం పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయము నందు ఉదయం 10:30 గంటల నుంచి ప్రజావాణి/గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున పాలకుర్తి మండల ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని పాలకుర్తి మండల తహసిల్దార్ తెలిపారు.

*-పాలకుర్తి, ఆగష్టు 3 (నిఘా న్యూస్):*



పాలకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం సీఐ జి, మహేందర్ రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్న కుమార్,తో కలిసి పాలకుర్తి మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యజమానులతో సమావేశం నిర్వహించారు, అనంతరం ప్రైవేటు పాఠశాలకు సంబంధించిన పాఠశాల బస్సులు, ఆటోలు ఇతర రవాణా మార్గాలలో విద్యార్థులను తీసుకెళ్లేటప్పుడు అలాగే పాఠశాల నుండి ఇంటికి తీసుకెళ్లే సమయంలో ప్రమాదాలు జరగకుండా విద్యార్థుల భద్రత గురించి వివరించారు.

*-పాలకుర్తి ఆగష్టు 3 (నిఘా న్యూస్):*

# గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురి అరెస్ట్

- రెండున్నర కేజీల గంజాయి సీజ్
- గంజాయి అమ్మిన కొన్న కఠిన చర్యలు
- పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు



మధిర, ఆగష్టు 3 (నిఘా న్యూస్): గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు నిందితులను మధిర టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రెండున్నర కెజిల గంజాయిని సీజ్ చేశారు. గంజాయితో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేస్తూ కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు హెచ్చరించారు. శనివారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మధు మాట్లాడుతూ శుక్రవారం మధిర పట్టణానికి చెందిన కళ్యాణపు వంశీ, తమ్మిసెట్టి కిరణ్, రెంటపల్లి మహేష్ ఆనంద్ అనే ముగ్గురు యువకులు ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా నందిగామ నుండి మధిరకు నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మధిర పట్టణ ఎస్ ఐ ఎన్.సంధ్య శుక్రవారం సాయంత్రం మధిర- రాయపట్నం వైరా నది బ్రిడ్జిపై రెవెన్యూ అధికారులు,పోలీస్ సిబ్బందితో కలిసి సీక్రెట్ ఆపరేషన్ చేపట్టారని తెలిపారు. ముగ్గురు యువకులు హెూండా యాక్టివా(టి.ఎస్ 04 ఎఫ్ ఎఫ్ 1171)పై నందిగామ నుండి మధిర బిర్జి సమీపంలోకి రాగానే ఎస్ ఐ సంధ్య ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేస్తుండగా వారి వద్ద బ్లూ రంగు బ్యాగ్ ఉండడాన్ని గమనించారని తెలిపారు. బ్యాగులో ఏముందని ప్రశ్నించగా వారు ముగ్గురు సమాధానం చెప్పలేక తడబడుతూ,భయాందోళనలకు గురయ్యారు అని అనుమానంతో బ్యాగును ఓపెన్ చేయగా రెండు పెద్ద సైజు ప్యాకెట్లు,ఒక చిన్న ప్యాకెట్ ప్లాస్టర్ తో సీల్ వేసి ఉన్న రెండున్నర కేజీల గంజాయిని గుర్తించి గంజాయి రవాణా చేస్తున్న యాక్టివా వాహనాన్ని ఒక సెల్ ఫోన్ ని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గంజాయి విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయిని ఎవరైనా అమ్మడం గాని కొనడం గాని ఎవరైనా వాడినట్లు తెలిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితులను పట్టుకున్న ఎస్ఐ సంధ్య ని పోలీస్ సిబ్బందిని, సీఐ మధు అభినందించారు.

# మహిళలపై.. నమోదు చేసిన అక్రమ కేసులను తొలగించండి

### జాతీయ మహిళా కమిషన్ విజయ భారతిని కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే



చంద్రగిరి, ఆగష్టు 3 (నిఘా న్యూస్): గత ప్రభుత్వంలో పాలకులు వ్యవస్థను నిర్వీర్యం చేసి, అధికార యంత్రాంగాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని నియోజకవర్గంలోని మహిళలపై పెట్టిన అక్రమ ఎస్సీ ఎస్టీ కేసులతో పాటుగా పలు కేసులను విచారించి తొలగించాలని మహిళా కమిషన్ విజయభారతి కి మునుపు అర్జీ ఇచ్చి విచారించాలని కోరారు. విచారణలో భాగంగా తిరుపతి ఎస్.వి వైస్ ఛాన్స్ లర్, కార్యాలయానికి వచ్చిన జాతీయ మహిళా కమిషన్ విజయభారతి ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కలసి వ్రాతపూర్వకంగా అర్జీ ఇచ్చి వివరించారు. గత ప్రభుత్వంలో మహిళలు అనే విచక్షణ కోల్పోయి సుధా రెడ్డి పై జరిగిన దాడిని వివరించారు. అధికారులను అడ్డం పెట్టుకొని మఠం భూమిలోను కట్టడాలను తొలగిస్తుండడంతో నష్టపోయిన మహిళలు పులివర్తి సుధా రెడ్డికి సమాచారం ఇచ్చారు. తుమ్మలగుంట లోని మఠం భూములు తొలగింపు వద్దకు చేరుకున్న సుధా రెడ్డిని పోలీసులు తిరుపతి ఈస్ట్ సీఐగా పనిచేస్తున్న మహేశ్వర్ రెడ్డి, రేణిగుంట సిఐగా పనిచేస్తున్న మల్లికార్జున్ లు అవహేళన చేసి దుర్భాషలాడారు. అంతేకాకుండా ఆమెను దౌర్జన్యంగా పక్కకు లాగి వేయడంతో ఆమె కాలికి గాయమై ఇప్పటికి కోలుకోలేని స్థితిలో ఉన్నారని కమిషన్ కు ఎంఎల్ఏ వివరించారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని మహిళలపై ఎస్సీ ఎస్టీ అక్రమ కేసులు పెట్టి సోషల్ మీడియా వేదికగా వారి గురించి అసభ్యకరంగా పోస్టులు పెట్టి వారి వ్యక్తిగత జీవనానికి భంగం కలిగించారని గత ప్రభుత్వం మహిళలపై ప్రవర్తించిన తీరును కమిషన్ కు వివరించారు. సుధా రెడ్డి పై జరిగిన దాడికి సంబంధించి పలుమార్లు అప్పటి జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు అర్జీ ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించలేదు. రాష్ట్ర మహిళా కమిషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ వారికి తెలియపరచడం జరిగింది. మా నాయకుడు చంద్రబాబు నాయుడు న్యాయపోరాటంతో శిక్షించాలని తెలిపారు. అందుకే నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒక మహిళకు జరిగిన అన్యాయాన్ని కమిషన్ కు వివరిస్తున్నానని తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, మహిళలపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని ఆయన కోరారు.

# గురుపరంపర సంగీత విద్యాలయ వార్షికోత్సవం



తిరుపతి, ఆగష్టు 3 (నిఘా న్యూస్): తిరుపతిలో శనివారం ఘనంగా గురు పరంపర సంగీత విద్యాలయ రెండవ వార్షికోత్సవ సంబరాలు శనివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖపట్నంకి చెందిన పరమేశ్ గురువు గొప్ప కళాకారుడు వేటూరి విజయేశ్వర రావు, ఆయన శిష్యురాలు పద్మశ్రీ కన్యాకుమారి,రాష్ట్రపతి అవార్డు గ్రహీత మండా సుధారాణి, పంతుల రమ, డాక్టర్ కొత్తపల్లి వందన హాజరై గురు పరంపర సంగీత విద్యాలయ గొప్పతనాన్ని గురించి వివరించారు. వేటూరి విజయేశ్వరరావు, సుధారాణి వందన సారథ్యంలో వారి ఆశీస్సులతో శ్రీహరి చందన వెంకటేష్ హేమావతి బాలాజీ సంయుక్త ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల క్రితం తిరుపతిలో గురుపరంపర సంగీత విద్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పాఠశాలలో ప్రస్తుతం 40 మంది స్టూడెంట్స్ సంగీతాన్ని నేర్చుకుంటున్నట్లు శ్రీ హరిచంద్ర వెంకటేష్ తెలియజేశారు. కర్ణాటక క్లాసికల్ మ్యూజిక్ అంతరించిపోతున్న తరుణంలో గురు పరంపర విద్యాలయాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు. గురువుల ఆశీస్సులతో విద్యాలయంలో మరింత మంది విద్యార్థులకు గొప్ప సంగీతాన్ని అందించి మరింత మంది సంగీత కళాకారులను తయారు చేసే ఉద్దేశంతో ఈ విద్యాలయం ముందుకు వెళుతుందని తెలియజేశారు. అనంతరం విద్యాలయంలో సంగీతం నేర్చుకుంటున్న విద్యార్థిని పావని తండ్రి లీలా కృష్ణ కుమార్తె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి కర్ణాటక క్లాసికల్ మ్యూజిక్ ను నేర్చుకుంటున్నామని తెలియజేశారు. తన సంగీత గురువులైన హరి చందన వెంకటేష్ కు కొల్లూరు వందనాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురు పరంపర సంగీత విద్యాలయంలో కర్ణాటక సంగీతాన్ని అభ్యసించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థినీ పావని,వైష్ణవి, తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గురువులను శిష్యులు శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

# మల్లన్నా మా సమస్యలు పరిష్కరించండి: టీం సభ్యులు



పాలకుర్తి, ఆగష్టు 3 (నిఘా న్యూస్): ఎమ్మెల్సీగా గెలుపొందిన తర్వాత తీన్మార్ మల్లన్న మొట్టమొదటి సారిగా పాలకుర్తికి రావడంతో వారిని సన్మానించి పాలకుర్తి నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు తీన్మార్ మల్లన్న టీం సభ్యులు వినతి పత్రం అందజేశారు. పాలకుర్తి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని, 100 పడకల ఆసుపత్రి వాటి గురించి శాసనమండలిలో ప్రస్తావించలని కోరారు. అంతేకాకుండా పాలకుర్తి నియోజకవర్గం లోని పలు మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలను, ప్రభుత్వ దావాఖానాల సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ఏ విధంగా ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా కో కన్వీనర్ కసోజు బ్రహ్మచారి, నియోజకవర్గ ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న, వేర్పుల మహేష్,చెడు పాక సందీప్, కొమ్ము నరేష్,దురుసోజు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానం జెఈఓగా వెంకయ్య చౌదరి నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మర్యాద పూర్వకంగా జేఈఓను కలవడం జరిగింది. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

*-తిరుపతి, ఆగష్టు 3 (నిఘా న్యూస్):*

## మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రార్ గా శ్రీకాంత్



మల్కాజిగిరి, ఆగష్టు 3 (నిఘా న్యూస్): మల్కాజిగిరి నూతన సబ్ రిజిస్ట్రార్ గా శ్రీకాంత్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ అరవింద్ బాబు రాజేంద్రనగర్ కు ప్రభుత్వం బదిలీ చేయడంతో ఆయన స్థానంలో వికారాబాద్ సబ్ రిజిస్ట్రార్ గా పని చేస్తున్న శ్రీకాంత్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మాల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్లు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్నారులకు తల్లి పాలే శ్రేయస్కరం



నారాయణపేట, ఆగస్ట్ 3 (నిఘా న్యూస్): తల్లిపాలే చిన్నపిల్లలకు శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన పిల్లలకు తల్లి పాలు అమృతం లాంటివి అని ఆమె తెలిపారు. పుట్టిన పిల్లలకు ఏడాది వరకు ఖచ్చితంగా తల్లి పాలు తాగించాలన్నారు. కార్యక్రమానికి ఓ తల్లి తీసుకువచ్చిన ముద్దులొలికే చిన్నారి బుగ్గలను కలెక్టర్ ఎంతో ఆప్యాయంగా నిమిరారు. అనంతరం తల్లి పాల వారోత్సవాల ప్రచార పోస్టర్ల ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా.సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రంజిత్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా.శైలజ, ఆర్ఎంవో పావని, వైద్యాధికారులు డా.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గూడ రవీందర్ కుటుంబానికి ఎమ్మెల్యే అండ



పాలకుర్తి, ఆగష్టు 3 (నిఘా న్యూస్): జనగామ జిల్లాపాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి గూడ రవీందర్ భార్య గూడ జయలక్ష్మి జులై 10న రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలిబ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దేవత మూర్తులైన అందులకు ఆహారం



తిరుపతి, ఆగష్టు 3 (నిఘా న్యూస్): దేవతామూర్తులు అయినటువంటి అందులకు ఆహార పొట్లాలను బీసీ నాయకు లు జగన్నాథం ఆధ్వ ర్యంలో అందించారు. శ్రీవారు భక్తులైన జగన్నాథం గోవిందసేవ మండలం చంద్రమౌళి ల ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమంలో భాగంగా లీలా మహల్ సర్కిల్ నుంచి కపిల తీర్థం వెళ్లే మార్గంలోని నెహ్రూ మున్సిపల్ పార్క్ పక్కన జరిగే ఈ కార్యక్రమంలో రాజశేఖర్ జన్మదిన సందర్భంగా పేదవారికి వికలాంగులకు, అందులకు ఆహార పట్నాలు వాటర్ బాటిల్స్ బిస్కెట్ ప్యాకెట్లు అందరికీ పంచిపెట్టారు. అనంతరం శ్రీవారి గోవింద నామాలు అందరిచేత పలికించి దేవతా మూర్తులైన ఆ పేదవారు నుంచి పుట్టినరోజు ఆశీస్సులను పొందారు. ఆ సమయంలో ఆ సమయంలో అక్కడికి విచ్చేసిన గోమాతను కళ్ళకుద్దుకొని జగన్నాథం కుటుంబ సభ్యులు ఆవుకు బిస్కెట్ లను తినిపించారు. అలాగే కుక్కకు బిస్కెట్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చంద్రబాబు హేమావతి రోహిత్ లు పాల్గొన్నారు.

## సవా లక్ష నిబంధనలతో రుణమాఫీ పొందలేక పోతున్న రైతులు

### పెబ్బేరు ఎస్ బిఐలో రుణమాఫీ నిధుల మంజూరులో జాప్యం



**పెబ్బేరు, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా రైతులకు వివిధ బ్యాంకులు తీసుకున్న రుణాలను మాఫీ చేయడానికి ప్రత్యేక చర్య తీసుకొని నిధులు కేటాయించి పండుగల రుణమాఫీ కార్యక్రమం చేపట్టింది.రాష్ట్రంలోని అన్ని మండలాలు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేకంగా రైతులతో సమావేశాలు జరిపి మొదటి విడత రెండో విడతగా రుణాలను మాఫీ చేసేందుకు రైతుల అకౌంట్లో నేరుగా నిధులను జమ చేసింది. మొదటి విడతలో ఒక లక్ష రూపాయల లోపు రెండో విడతల్లో ఒక లక్ష యాభై వేల రూపాయల లోపు నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం విధితమే,నిధులు మంజూరైన వెంటనే ఆయా బ్యాంకులలో రుణాలు పొందిన రైతులు తిరిగి ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ భూమి పాసుపుస్తకం తీసుకువెళ్తే ఆయా బ్యాంకులో రైతుల రుణాలను రెన్యువల్ చేసి మంజూరు చేసిన డబ్బులు రైతుల ఖాతాలో బ్యాంకు వారు జమ చేస్తారు. పెబ్బేరు లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు మొదటి విడత,రెండో విడత రైతులు రుణాలకు సంబంధించి ప్రభుత్వ డబ్బులు మాఫీ చేసిన ఒక్క రైతు కూడా ప్రభుత్వ డబ్బులు పొందలేకపోయారు. ఇందుకు కారణం ఎస్బిఐ పెబ్బేరు బ్యాంకులో ఆడిట్ నడుస్తుండటంతో ఎస్బిఐ బ్యాంక్ అధికారులు రైతుల దగ్గర నుండి రెన్యువల్ కు సంబంధించిన అన్ని పత్రాల సంతకాలు తీసుకొని పంపుతున్నారు కానీ రైతుల ఖాతా నగదు డబ్బులు జమ చేయడం లేదు.పెబ్బేరులోని మిగతా అన్ని బ్యాంకులలోని రైతులు రుణమాఫీ తిరిగి కొత్తగా డబ్బులు పొందుతున్నప్పటికీ పెబ్బేరు ఎస్బిఐ బ్యాంకులో మాత్రం ఆడిట్ కారణంగా రైతులకు నిరాశ అవుతుంది. బ్యాంకులో దాదాపు మరో వారం పది రోజులు ఆడిట్ కార్యక్రమం ఉంటుందని 10 రోజుల తర్వాత అకౌంట్ లో వేస్తామని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు.తిరిగి మూడో విడత రుణమాఫీ కార్యక్రమం ఆగస్టు 15లోగా చేపడతామని ప్రభుత్వం ప్రకటించడం తెలిసిందే,దీనితో బ్యాంకులో డబ్బులు పొందెందుకు మరింత ఆలస్యం కావచ్చునని రైతులు నిరాశ చెందుతున్నారు. రైతులకు డబ్బుల మంజూరులో ఆలస్యం కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అధికారులు చేపట్టాలని రైతులు కోరారు.

## కన్నతల్లిని వేధిస్తున్న కొడుకులు

### పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం



**వీణవంక/బేతిగల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన భార్య భర్తలు తడిగొప్పుల కనుకయ్య, కొమురమ్మ వారి స్థిరాస్తి భూమి అయిన రెండు ఎకరాల ఒక గుంటలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ వచ్చిన డబ్బులతో కాలం వెళ్ళదీసేవారు. వీరికి ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమారులు సంతానం కాగా అందరూ వృత్తిరీత్యా వేర్వేరు ప్రాంతాలలో స్థిరపడ్డారు. 2021 డిసెంబర్ లో తన భర్త కనుకయ్య మరణించగా భార్య కొమురమ్మ కూడా గుండె జబ్బు వల్ల మంచానా పడింది. తన గుండె జబ్బు వైద్యానికి నెల నెలా 8వేల రూపాయల వరకు ఖర్చు అవుతుండగా దిక్కు తోచని పరిస్థితులో తనకున్న పొలాన్ని కౌలుకు ఇవ్వాలని ప్రయత్నించగా రెండవ కుమారుడు రవి, నాల్గవ కుమారుడు శ్రీకాంత్ లు మాత్రం కౌలుదారులని బెదిరిస్తూ పొలం చేయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. నాల్గవ కుమారుడు శ్రీకాంత్ కి ఇటీవలే బిఎస్ఎఫ్ లో కానిస్టేబుల్ ఉద్యోగం పొంది తాను పోలీస్, తనని ఎవరూ ఏం చేయలేరని అటు కౌలు దారులుని, తల్లి కొమురమ్మని బెదిరిస్తున్నాడని వాపోయింది. ఇదే విషయంలో పలుమార్లు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన పట్టించుకోలేదని వీణవంక ఎమార్వో కి తన భర్త పేరు మీద ఉన్న భూమిని తన పేరుకి మార్చమని దరఖాస్తు చేసుకున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నాడని కన్నీళ్లు పెట్టింది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు దృష్టి సారించి తన భూమిని తన పేరు మీదకు మార్చాలని అధికారులను వేడుకుంది.

## కౌలు రైతులకు సహకార రుణాలు

### వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు



**విజయవాడ, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** ప్రతీ కౌలు రైతును సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించి ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు ఆప్కాబ్ అధికారులను కోరారు.శనివారం విజయవాడలో ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్ట చివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలని అన్నారు. సాగు చేసే రైతుకు ప్రాధాన్యత ఇవ్వాలని,నా హయాంలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు రావాలని అన్నారు.కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి కౌలు రైతుల రుణాలు ఇవ్వండి అని అధికారులను ఆదేశించారు. పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకు రుణాలు అందించి రైతులకు ఆదుకోవాలని కోరారు. రేపటి నుంచే పరిస్థితి మారాలి, బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చి దిద్దాలని అన్నారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి, డిజిటైలేజేషన్ తోనే అక్రమాలకు చెక్ పెట్టాలని నిర్ణయించారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు.

## ఐక్యతను దెబ్బతీస్తున్న...

# ట్రస్మా అధ్యక్షుడి బహిష్కరణ

- పదవి కాపాడుకునేందుకు కుటిల రాజకీయాలు
- నూతనంగా ఏర్పడ్డ మేడ్చల్ జిల్లా ట్రస్మ కార్యవర్గం చెల్లదు
- అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని నీచమైన చర్యలకు పాల్పడ్డ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్



**హైదరాబాద్, ఆగస్టు 3(నిఘా న్యూస్):** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసే పాఠశాల యాజమాన్యాలే పదవి కాపాడు కునేందుకు కుయుక్తులు పన్నుతూ నిబంధనలను తుంగలో తొక్కుతూ వ్యవహరించడం ముమ్మాటికీ తప్పేనని మేడ్చల్ జిల్లా, ఉప్పల్ మేడిపల్లి ఘట్కేసర్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ట్రస్మా ఖండించింది. ఈ మేరకు శనివారం బోడుప్పల్ నగరంలో మేడ్చల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం సమావేశమై నూతన అసోసియేషన్ ఏర్పడడాన్ని తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం మేడిపల్లి లోని ఎస్వీఎం హొటల్లో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ ఎన్నిక చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన కార్యవర్గం చెల్లదని, మల్కాజ్గిరి జిల్లా మొత్తంలో పట్టుమని పదిమంది కూడా పాఠశాల యజమాన్యాలు పాల్గొనలేదని దీనిని పూర్తిగా తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆ సంఘంలో పాల్గొన్న యాజమాన్యాల సభ్యత్వాన్ని జిల్లా నుండి మండలం నుండి రద్దు చేస్తున్నామని వారిని అసోసియేషన్ నుండి బహిష్కరిస్తున్నామని ఖరా ఖండిగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు అయిన మధుసూదన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని 15మండలాలకు సంబంధించిన ట్రస్మా సభ్యులకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా,ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వకుండా వాస్తవాలు దాచిపెట్టి తప్పుదోవ పట్టించారా లేదా ఉద్దేశపూర్వకంగానే మీటింగ్ జరిగిందా అనే సందేహం నెలకొంది. రాష్ట్రానికి అధ్యక్షుడైన మధుసూదన్ పదవిపై కాంక్షతో మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడ్డాడని ఇది ముమ్మాటికి తప్పేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని చిన్న పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై యాజమాన్యాలు కలిసి ఒక సంఘముగా ఏర్పడి తెలంగాణ గుర్తింపు పొందిన యాజమాన్యాల సంఘముగా (ట్రస్మా) రిజిస్టర్ అయి మనుగడ సాధిస్తుంది. బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై పోరాడుతుంది. గత సంవత్సరం కింద ట్రస్మా ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల అధ్యక్ష పదవికి హొరాహొరిగా పోటీపడ్డారు. అయితే ప్రైవేట్ పాఠశాలలను కాపాడాలన్న దృఢ నిశ్చయంతో శివరాత్రి యాదగిరి రాష్ట్ర కార్యనిర్వాహన అధ్యక్షులు ఒక అడుగు వెనుకకు వేసి సంఘ ఐక్యతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర సీనియర్ ట్రస్మా నాయకుల సలహా మేరకు ఒక సంవత్సరం పాటు సామల మధుసూదన్, మరొక సంవత్సరం శివరాత్రి యాదగిరి అధ్యక్షులుగా వ్యవహరించేటట్టు సర్దుబాటు కుదిరింది. అయితే మధుసూదన్ పదవి కాలం కేవలం నాలుగు నెలల్లో ముగిసి పోతుండగా పదవిపై కాంక్షతో ట్రస్మాను విడదీయాలన్న దుర్బుద్ధితో కొంతమంది యాజమాన్యాలను కూడగట్టుకొని నూతనంగా మేడ్చల్ జిల్లా యాజమాన్యాల సంఘంను ఏర్పడినట్లుగా మేడ్చల్ జిల్లా తస్మా సభ్యులు భావిస్తున్నారు . మేడ్చల్ జిల్లా పరిధిలో సుమారు 550 పైచిలుకు ప్రైవేట్ పాఠశాలలు ట్రస్మా సభ్యత్వం పొంది ఉండగా ఉండగా కొంతమంది అసోసియేషన్ లో పదవి లేదన్న అక్కసుతో శుక్రవారం పదిమంది కరస్పాండెంట్లతో నూతనంగా మేడ్చల్ జిల్లా యాజమాన్యాల సంఘం ఏర్పడిందని పత్రికా ప్రకటనలు కూడా చేశారు.శుక్రవారం జరిగిన అసోసియేషన్ను పూర్తిగా రద్దు చేస్తున్నామని, మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా నియమింపబడ్డ జీవి రమేష్ ముద్ర హై స్కూల్ ఉప్పల్ డిపో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డ సి.నిర్మలా రెడ్డి, విజ్ఞాన్ హై స్కూల్- చిలకనగర్,జిల్లా కోశాధికారిగా ఎన్నికైన ఎస్ రమేష్ బాబు శ్రీ చైతన్య క్రియేటివ్ స్కూల్- పర్వతాపూర్ ల ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నామని ట్రస్మా ఉప్పల్ ట్రస్మా మేడిపల్లి సంఘం నుండి బహిష్కరిస్తున్నామని,అదేవిధంగా ట్రస్మా రాష్ట్ర కమిటీ మేడిపల్లి మండల సభ్యులకు తెలియకుండా మీటింగ్ కండెక్ట్ చేసి మండల సభ్యుల ఐక్యతను చెడగొట్టిన రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ ను బహిష్కరిస్తున్నామని ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నిర్వహణ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ట్రస్మా రాష్ట్ర, అడ్వైజర్ నల్ల భాస్కర్ రెడ్డి, తస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి ఎల్ ఎన్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ షేక్ మదర్, ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు జే. నాగరాజు, తస్మా జిల్లా కోశాధికారి పరుశురాం గౌడ్, ట్రస్మా జిల్లా వైస్ ప్రెసిడెంట్స్ సత్తయ్య, పి ఆర్ఎస్ సతీష్,దేవదానం, ట్రస్మా మేడిపల్లి అధ్యక్షులు పి రవీందర్ రావు, తస్మా మేడిపల్లి ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు, జైనుద్దీన్ అడ్వైజర్స్ లక్ష్మణరావు, ఇసాక్ రాజు మండల సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి గంగరాజు,ఘట్కేసర్ మండలం అధ్యక్షులు అంజన్ రెడ్డి, కోశాధికారి రాజశేఖర్, ఉప్పల్ మండల కోశాధికారి జహంగీర్ అడ్వైజర్ నితిన్ మిశ్రా, జగదీష్ జోషి, అల్తాఫ్, సత్యనారాయణ, జాన్సన్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## దేవుడు కరుణించి.. ప్రాజెక్టులు నింపి దీవించాడు

- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం
- కేసీఆర్ ధరణితో రైతులు పదేళ్లు గోస పడ్డారు
- సాగు భూముల సమస్యల పరిష్కారానికి కొత్త పథకం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఆగస్టు 3(నిఘా న్యూస్):** ఈ వ్యవసాయ సీజన్ కాలానికి ఆయకట్టు పరిధిలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం ఆయన పాలేరు రిజర్వాయర్ వద్ద కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎన్నెస్పీ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి గేటు ఎత్తి పాతకాల్వకు జలాలు విడుదల చేశారు. అనంతరం ఎర్రగడ్డ వద్ద భక్త రామదాసు ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాజెక్టు పరిధిలోని మండలాల కు సాగునీరు విడుదల చేశారు. ఇక్కడ ప్రాంగణంలో మొక్క నాటాక మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక దేవతల దీవెనలు కూడా దక్కి మంచి వర్షాలు కురిశాయని, కృష్ణా పరివాహక పరిధిలో శ్రీశైలం నిండిందని, నాగార్జున సాగర్ పూర్తి దశకు చేరిందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జూలై చివరి నాటికి నాగార్జునసాగర్ లోకి ఈ స్థాయిలో జలాలు చేరలేదని అన్నారు. సాగర్ కాల్వ వెంట లోటుపాట్లు తెలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎన్ఎస్పీ అధికారులను ఆదేశించారు. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉండేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, బోడా మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకటరెడ్డి, మంకెన వాసు, రామిరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైటెక్ హంగులతో చౌరస్తాల అభివృద్ధి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్రా, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎలిఫెంట్ సర్కిల్ చౌరస్తా, మహనీయుల విగ్రహాల ముందు కూడలిని అత్యాధునిక హంగులతో అభివృద్ధి చేయటం కోసం కోటి పదమూడు లక్షల రూపాయలు, రామానుజ సర్కిల్ కొరకు అరవై అయిదు లక్షల రూపాయల నిధులు మంజూరైనాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నానక్ రాంగుడా, కొండాపూర్ లోని పలు చౌరస్తాలను శనివారం పరిశీలించడం జరిగింది. ఎలిఫెంట్ సర్కిల్ వద్ద కూడలిని కూడా పచ్చదనంతో అందమైన గార్డెనింగ్ స్కల్ప్చర్స్, ఫూట్ పాత్ తదితర అంశాలపై అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్, డీఈ రూపా, ఏఈ శ్రవంతి, స్థానిక నాయకులు తాండవాసు గౌడ్, ఫైళ్ల ప్రవీణ్ కుమార్, దూల్మిట్ట దయాకర్ రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## సామర్లకోటలో ప్రేమికుడికి చిత్రహింసలు

### ఎట్రాసిటీ కేసుతో పాటు హత్యా యత్నం కేసు నమోదు చేయాలి : పిట్ట వరప్రసాద్



**సామర్లకోట, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవం గ్రామంలో దళిత యువకునిపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ డిమాండ్ చేశారు. సామర్లకోట మండలం పెదబ్రహ్మ దేవములో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన చాపల అజయ్ కుమార్, కాపు కులానికి చెందిన చక్ర లక్ష్మి చాలా కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఆగస్టు ఒకటి సాయంత్రం 6 గంటల సమయంలో చక్ర లక్ష్మీ కాలేజీ అయిపోయిన తర్వాత అజయ్ కుమార్ తో కలిసి బయటికి వెళ్లింది రాత్రి చాలా సమయం గడిచిపోవడంతో చక్ర లక్ష్మి ఇంటికి వెళితే పెద్దలు ఏదైనా చేస్తారని భయపడి వెళ్లడానికి నిరాకరించడంతో,అజయ్ కుమార్ తన బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. రెండో తారీకు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చక్ర లక్ష్మిని ఒప్పించి, ధైర్య,వారి ఇంటి వద్ద దింపాడు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కుర్రవాడితో రాత్రంతా ఇంటికి రాకపోవడంతో లక్ష్మి బంధువులు, తల్లిదండ్రులు ఆమెను హింసిస్తున్నారని స్నేహితుల ద్వారా తెలుసుకొని మూడో తారీకు తెల్లవారు జామున అజయ్ కుమార్ చక్ర లక్ష్మి ఇంటికి వెళ్లగా ఆమె తల్లిదండ్రులు బంధువులు అజయకుమార్ని తాళ్లతో బంధించి చిత్ర హింసలకు గురిచేయ్యటమే కాకుండా అడ్డుకొన్న బందువులను కూడా కొట్టి గాయపర్చారు. భంది గా ఉన్న అజయ్ ను విడిపించిన పోలీసులు మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో బాధితుని ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్స్తో మాట్లాడిన పిట్టా వర ప్రసాద్,బాధితుడినుండి వివరాలు అడిగి తెలుసు కొన్నారు. క్షత గాత్రులకు, తక్షణ సహాయం అందించాలని, నిందితులపై, ఎస్సీ ఎస్టీ తో పాటు హత్య యత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చెయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రైవేటు టీచర్లకు తక్కువ తెలివి ఉంటది


### రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

### తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునీల్



**వరంగల్, ఆగస్టు 3 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ప్రైవేట్ ఉపాధ్యాయులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యంతో,విషయ పరిజ్ఞానం లేకుండా, బాధ్యతారహితంగా ప్రైవేటు ఉపాధ్యాయులను ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్ళని, వాల్లకి మీ కంటే తక్కువ తెలివి ఉన్న వాళ్ళని" అంటూ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహ రించుకోవాలని టిపిటిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చేసిన ప్రతి వ్యాఖ్యానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ అన్నారు. ఎందుకంటే వాళ్ళు అర్హతతో అనుభవంతో ప్రతిభతో, నిబద్ధతతో చాలీచాలని జీతాలతో విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే విద్యా శ్రామికులు. మీరు ప్రభుత్వ ఉపాధ్యాయులను పొగడాలనుకోవడంలో తప్పు లేదు కానీ, వారి మెప్పు కోసం ప్రైవేటు ఉపాధ్యాయులను కించపరచడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయు ఆత్మీయ సభలో ప్రైవేట్ టీచర్ల మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# లే ఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు



**మేడ్చల్కలెక్టరేట్, ఆగస్టు 3(నిఘా న్యూస్):** సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా లేఔట్లను క్రమబద్ధీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ తో పాటు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా లేఔట్లను క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు అందించారు. ప్రజలకు ప్రభుత్వానికి నష్టం కలగకుండా, సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామపంచాయతీల పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా రెవిన్యూ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, గ్రామ పంచాయితీ అధికారులు, కమిటీలను రూపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాలు చేశారు. వారి ఆధ్వర్యంలో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా లేఔట్లను క్రమబద్ధీకరణపై పరిశీలించి తదుపరి సంబంధిత అధికారులకు నివేదిక సమర్పించాలని క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల క్రమబద్ధీకణపై జిల్లా, మండల, మున్సిపాలిటీ పరిధిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం సిడిఎంఏ వి.పి.గౌతమ్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు వారి ఆధ్వర్యంలో మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచందనం - పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని అదే విధంగా వీధి కుక్కలా బారి నుండి ప్రజలను కాపాడే బాధ్యత అందరి మీద ఉందని దానికి సంబంధించిన ఆనిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్ ప్రకారం కుక్కల జననాలు తగ్గించాల్సి ఉందని దానికి తగ్గ ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. మునిసిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని పార్కులుగాను వాకింగ్ ట్రాక్స్ గాను, క్రీడా స్థలాలు గాను రూపొందించి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు, అనుమతులు లేని భవనాలను గుర్తించి వాటికి కూల్చి వేయడానికే తగిన చర్యలు తీసుకుంటూ అదనంగా నిర్మించిన భవనాలకు ప్రస్తుత ప్రభుత్వ విధానాల ప్రకారం పన్ను విధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు సిడిఎంఏ వి.పి.గౌతమ్ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రాధికా గుప్తా, అడిషనల్ కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com